

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 04-01-2026 పేజీలు : 18


# నేడే భోగాపురంలో గగన విహారం



8వ పేజీలో

- ట్రయల్ రన్ ప్రారంభించనున్న మంత్రి రాం మోహన్ నాయుడు
- ఢిల్లి నుండి నేరుగా భోగాపురం కు విమానం లో రాక
- మారనున్న ఉత్తరాంధ్ర రూపు రేఖలు
- ఆర్థిక కేంద్రంగా మారనున్న విశాఖ

## అభివృద్ధికి క్షేత్ర స్థాయి పర్యటన





3వ పేజీలో

## శిక్షల అమల్లో రికార్డు



- వేగవంతమైన దర్యాప్తుతో పలు కేసులలో త్వరితగతిన శిక్షలు
- సిపి ఆదేశాల మేరకు చురుకుగా పనిచేస్తున్న పోలీసులు
- పౌరులు అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని హితవు (వార్త 2వ పేజీలో)

## ఫార్మా పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం



7 లో



## మామ అండ!!... అల్లుడు దందా..!!



3వ పేజీలో

- ఎమ్మెల్యే అల్లుడు బరితెగింపు
- కంచరపాలెంలో అడ్డగోలు నిర్మాణం
- ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని అధికారులు
- నిబంధనలకు పాతర

## ఫ్రాంక్ కాల్ తో చెలరేగిన ఘర్షణ..





- ఇంటర్ విద్యార్థికి తీవ్ర గాయాలు
- కంటి గాయంతో విద్యార్థి ఆసుపత్రికి తరలింపు
- క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టిన సీఐ బాలక్రిష్ణ

3వ పేజీలో

# శిక్షల అమల్లో రికార్డు

➩ అధికారుల పనితీరు పై సీపీ ప్రశంసలు

➩ డీసీపీ మేరీ ప్రశాంతి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ పోలీసులు త్వరితగతిన దర్యాప్తు చేపట్టిన కేసులలో నిందితులకు శిక్షలు ఖరారు కావడంతో డీసీపీ మేరీ ప్రశాంతి పోలీసు కాన్ఫరెన్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2024 జూన్ 12 నుండి ఇప్పటివరకూ రికార్డు స్థాయిలో 69 కేసులలో నిందితులకు శిక్షలు పడటం జరిగింది. నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మార్గదర్శకత్వంలో పలు కేసులను ప్రయారీటి కేసులుగా తీసుకొని, ఛార్జిషీట్ వేసి, వేగవంతమైన దర్యాప్తుతో పలు కేసులలో త్వరితగతిన శిక్షలు పడడం జరిగింది. దీని ప్రధాన ఉద్దేశ్యం పౌరులు నేరాలకు పాల్పడకుండా, క్రైమ్ రేటును తగ్గు ముఖం పట్టించడం సదరు శిక్షలు పడిన కేసులలో ఒక మరణ శిక్షతో పాటుగా, 2 మరణించే వరకూ జీవిత ఖైదు, 10 జీవిత ఖైదు, 15 ఇరవై సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 2 ఇరవై అయిదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 2 పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 3 ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, మొదలైన త్వరితగతిన శిక్షలు పడడం జరిగింది. వీటిలో ప్రధానంగా త్వరితగతిన శిక్ష పడిన 5 కేసులు ఉన్నాయి. 2024 సెప్టెంబర్ 24న జరిగిన కేసులో 10 నెలల వ్యవధిలో 2025 ఆగస్టులో నెల 25 జనవరి ఫిబ్రవరి ఆగస్టు 21న శిక్ష పడడం జరిగింది. కన్న తండ్రే తన ఇద్దరి మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇవ్వడం జరిగింది. నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అలాగే రూ. 3000 జరిమానా , బాధితురాళ్లకు చెరోకరికి రూ. 3,00,000 ల నష్ట పరిహారంగా ఇవ్వాలని కోర్టు తీర్పు విలువరించింది. 2025 జనవరి 21న జరిగిన కేసులో 8 నెలల వ్యవధిలో శిక్ష పడడం జరిగింది. శారీరకంగా , మానసికంగా వికలాంగురాలైన మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అలాగే రూ. 10,000 ల జరిమానా , బాధితురాలికి రూ. 4,00,000 ల నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు ఇవ్వడం జరిగింది. 2025 ఏప్రిల్ 16న జరిగిన కేసులో 5 నెలల వ్యవధిలో శిక్ష పడడం జరిగింది. కన్న తండ్రే తన 4 సంవత్సరాల వయస్సు గల కూతురు పై లైంగిక దాడికి పాల్పడిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. నిందితుడికి మరణం వరకూ కఠిన కారాగారా జీవిత ఖైదు అలాగే రూ. 10,000ల జరిమానా , ప్రభత్వం బాధితురాలికి రూ. 5,00,000ల నష్ట పరిహారంగా ఇవ్వాలని కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. 2025 మార్చి 26న జరిగిన కేసులో 9 నెలల వ్యవధిలో శిక్ష పడడం జరిగింది. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇవ్వడం జరిగింది. నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అలాగే రూ. 20,000ల జరిమానా, బాధితురాలికి జరిమానా నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు ఇవ్వడం జరిగింది. 2025 జూన్ 7న జరిగిన కేసులో 06 నెలల వ్యవధిలో శిక్ష పడడం జరిగింది. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇవ్వడం జరిగింది. నిందితుడు ఏ 1 అలాగే నిందితురాలు ఏ2 ఇరువురికి చెరో 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష అలాగే చెరో రూ. 25,000ల జరిమానా, బాధితురాలికి రూ. 40,000 నష్టపరిహారంగా ఇవ్వాలని తీర్పు ఇవ్వడం జరిగింది. నగర పోలీసు కమిషనర్ అదేశాల మేరకు ఇక ముందు కూడా నగర పోలీసులు ఇదే విధంగా వేగవంతమైన దర్యాప్తుతో త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కావునా పౌరులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా, తమ అమూల్యమైన భవిష్యత్తు నాశనం చేసుకోకుండా మంచి మార్గంలో ఉంటూ తమతో పాటుగా నగరానికి మంచి పేరు తీసుకురావాలని పోలీసులు ఆకాంక్షిస్తున్నారు.

# లిటిల్ మిస్టర్ అండ్ మిస్ సౌత్ ఇండియా..

## 2025లో విశాఖ చిన్నారుల విజయం



**దాబాగార్డెన్స్, జనవరి 3, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌లో జరిగిన లిటిల్ మిస్టర్ అండ్ మిస్ సౌత్ ఇండియా 2025 పోటీల్లో విశాఖ కు చెందిన చిన్నారులు ఘన విజయం సాధించి నగరానికి గర్వకారణంగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని బిగ్ బాస్ సీజన్2 విజేత శ్రీ కౌశల్ మండా మరియు నీలిమా కలిసి నిర్వహించారు. ఇది సీజన్1గా విజయవంతంగా ముగిసింది. ప్రతి వయసు విభాగంలో 100కు పైగా పోటీదారులు పాల్గొనగా, సెల్ఫ్ ఇంట్రడక్షన్, ఆత్మవిశ్వాసంతో కూడిన రాంప్ వాక్, టాలెంట్ రౌండ్, ప్రశ్నోత్తర రౌండ్ల ద్వారా ఎంపికలు జరిగాయి. విశాఖ నుంచి దీక్ష (టీన్ మిస్ సౌత్ ఇండియా 2025 1114), ఆర్. దివ్జిత్ (జూనియర్ మిస్టర్ సౌత్ ఇండియా 2025 710), కె. యువ వర్మ (లిటిల్ మిస్టర్ సౌత్ ఇండియా 2025 36), నందన్ తేజ్ (టీన్ మిస్టర్ సౌత్ ఇండియా 2025 సెకండ్ రన్నర్ అప్, 1114) విజేతలుగా నిలిచారు. వేదికపై వారి ఆత్మవిశ్వాసంతో కూడిన నడక, స్పష్టమైన సమాధానాలు, స్టేజ్ ప్రెజెన్స్ న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని విశాఖకు గర్వకారణంగా నిలిచాయి.

# పాడుబడిన బావిలో పడి.. అదృశ్యమైన వ్యక్తి మృతి..!

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు





**మల్కాపురం, జనవరి 03, మేజర్‌న్యూస్:** విశాఖ మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జై ఆంధ్ర కాలనీకి చెందిన చీడిపల్లి కృష్ణ (38) అనే వ్యక్తి పాడుబడిన బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మల్కాపురం సీఐ గోలాగని అప్పారావు వివరాలు వెల్లడించారు. మృతి చెందిన వ్యక్తి చీడిపల్లి కృష్ణ గతంలో కూడా పలుమార్లు ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయి తిరిగి వచ్చేవాడని కుటుంబ సభ్యులు తెలిపరన్నారు. అదే విధంగా డిసెంబర్ 26, 2025 అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయిన కృష్ణ తిరిగి రాకపోవడంతో గత ఏడాది డిసెంబర్ 31న కుటుంబ సభ్యులు తిరిగి మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. శనివారం ఉదయం, అదే ప్రాంతంలో ఉన్న ఒక పాడుబడిన బావిలో కృష్ణ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించము. మృతుడు మతిస్థిమితం లేని వ్యక్తిగా కుటుంబ సభ్యులు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నాట్లు సీఐ తెలుయజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు..

# ఏయూలో సావిత్రిబాయి పూలె జయంతి నిర్వహణ



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 3, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నేడు సావిత్రిబాయి పూలె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెనేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలె స్త్రీవిద్య కోసం చేసిన కృషిని కొనియాడారు. నేటి యువత సావిత్రిబాయి పూలె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని ఉన్నతంగా రాణించే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, ప్రిన్సిపాల్ ఆచార్య కె. సీతామాణిక్యం, దుర్గాబాయి దేశముఖ్ ఉమెన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ ఆచార్య పల్లవి, పలువురు డీన్లు, డైరెక్టర్లు, ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రంలో పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి కి పుష్య పౌర్ణమి వేడుక





**పూర్ణమార్కెట్, జనవరి 03, మేజర్‌న్యూస్:** విశాఖ పూర్ణ మార్కెట్ ఇసుక కొండ పై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో శనివారం నాడు పుష్య పౌర్ణమి వైభవంగా జరిగింది. శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ ప్రధాన అర్చకులు పి నర సింహచార్యులు స్వామి వారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 4గంటల నుండి భక్తులందరూ ముందుగా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి ఐదు ప్రదక్షణలు చేసినంతరం స్వామివారిని దర్శించు కున్నారు మూడు బ్యాచ్ లలో మొత్తం 123 సత్య నారాయణ స్వామి వ్రతములు జరిగాయి వ్రతం లో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం, స్వామి వారి ఫోటో, నూక ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించామని ఆలయ ఈఓ టి రాజగోపాల్ రెడ్డి తెలిపారు స్వామి వారిని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణ బాబు గారు, ఎంఎల్సీ వేపాడ చిరంజీవి దంపతులు దర్శనం చేసుకున్నారు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు సేవా బృందం వారిచే ఏర్పాటు చేశారు.

# వ్యవసాయ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఆర్డిఓ సంగీత్ మాధుర్



**ఆనందపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం పాలవలస సచివాలయంలో వ్యవసాయ పాస్ పుస్తకాలు భీమిలి ఆర్డీవో సంగీత్ మాధూర్ చేతుల మీదగా శనివారం ఉదయం తాసిల్దార్ ఎస్ శ్రీను బాబు ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రాజముద్రతో కూడిన పుస్తకాలు పంపిణీ చేస్తామని రైతులందరూ కూడా వేలిముద్ర ద్వారా పుస్తకాలు తీసుకోవాలని తెలిపారు. అందులో భాగంగా రైతులకు ఆర్డిఓ రెవిన్యూ అధికారులు స్థానిక నాయకులు ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీను బాబు, స్థానిక సర్పంచ్ నాగోతు నర్సమ్మ , అచ్చియమ్మ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, రౌతు వెంకట్రావు, పాలవల శీను, నిమ్మల అప్పలరాజు తదితరు నాయకులు పాల్గొన్నారు.

# మామ అండ!!...అల్లుడు దందా...!!

## ●అక్రమంగా అనధికార నిర్మాణం ●లక్షల్లో లంచాలు మింగేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు..?

**కంచరపాలెం, జనవరి 3, మేజర్‌న్యూస్:** అధికారం ఉన్నది దోచుకోవడానికి అన్నట్టుగా తయారయింది నేటి పరిస్థితి.ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధిత అధికార పార్టీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ చట్టాలను అతిక్రమిస్తున్నారు.సామాన్య ప్రజలకు చట్టాలు వర్తిస్తాయి కానీ తమకు వర్తించవు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.వార్డు ప్రెసిడెంట్ స్థాయి నుంచి మంత్రి వరకు పదవులు అనుభవిస్తున్న వారు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని, అధికారుల అండదండలతో చేయని అడ్డమైన పని అంటూ లేదు. అటు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే పరిస్థితి లేదు. సంబంధిత అధికారులకు తెలిసినా చూసి చూడనట్లుగా ఉంటున్నారు.విశాఖలో ప్రస్తుతం ఇటువంటి పరిస్థితులు నెలకొన్నాయి.విశాఖలో గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలు కొనసాగుతున్నాయి.అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.దీంతో ప్రభుత్వానికి భారీ స్థాయిలో ఆదాయానికి గండి పడుతుంది.భీమిలి, ఆనందపురం, మధురవాడ, పెందుర్తి, వేపగుంట వంటి ప్రాంతాలలో అక్రమ నిర్మాణాల జోరు మరింత పెరిగింది. ఆక్రమణలకు పాల్పడుతుంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం జరుగుతుంది.అదే సామాన్యుడు తాను ఇల్లు కట్టుకునేటప్పుడు ఒక అడుగు అదనంగా కడితే అధికారులు అక్కడికి వచ్చి నానా హడావిడి చేసి సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తారు. అదే అధికారి పార్టీకి చెందిన వ్యక్తి కానీ లేదా బాగా డబ్బున్న వ్యక్తి గాని ఆ పని చేస్తే మాత్రం ఆ దరిదాపులో అధికారులు ఎవరు కూడా కనిపించరు.భారీ ఎత్తున భూ కబ్జాలకు పాల్పడుతూ, అక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టి వాటిని దర్జాగా అమ్మకాలు చేస్తున్నా పట్టించుకునే నాథుడు కనిపించడు. కానీ ప్రభుత్వం మాత్రం సామాన్యుల మెడ పై కత్తి పెట్టి బెదిరింపులకు పాల్పడుతూ ఉంటుంది.తాజాగా ఓ ఎమ్మెల్యే అల్లుడుగా చెప్పుకుంటున్న వ్యక్తి తను చేపడుతున్న ఇంటి నిర్మాణం విషయంలో అవకతవకలు ఉన్నా అధికారులెవ్వరూ పట్టించుకున్న పాపాన పోలేదు. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు వెళ్ళినప్పుడు కూడా ఎమ్మెల్యే అల్లుడు కావడంతో అతనిపై చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారు.

### అల్లుడు దందా.. మామ అండ..?

మహావిశాఖ పట్టణ ప్రణాళిక విభాగం జోనల్ కార్యాలయం 5 లో57వ వార్డు సచివాలయం 266పరిధి కంచరపాలెంలో అనకాపల్లి జిల్లాకు సంబంధించిన ఓ ఎమ్మెల్యే అల్లుడు చేపడుతున్న నిర్మాణమై ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. సదరు ఎమ్మెల్యే అల్లుడు బిఆర్టీసి రోడ్డును ఆనుకొని భారీ ఎత్తున వాణిజ్య సముదాయాల్ని నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణానికి పట్టణ ప్రణాళిక విభాగం నుండి వ్యక్తిగత నివాసయోగ్యమైన అనుమతులు మాత్రమే ఉన్నాయి. బిఆర్టీసి రోడ్డు విస్తరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా 25 అడుగుల రోడ్డు వైండింగ్ ఆక్రమిస్తూ ఈ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నిర్మాణంపైస్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు.అధికార పార్టీ ఎమ్మెల్యే అల్లుడు కావడంతో నిర్మాణంపై ఎటువంటి చర్యలు తీసుకున్న తమ ఉద్యోగాలకు ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంటుందని భయపడుతూ ఆ చుట్టుపక్కలకు వెళ్లేందుకు సాహసించడం లేదు.అనకాపల్లి జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొంది, ప్రస్తుత కూటమి సర్కార్ లో ఒక పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతూ,రాష్ట్రవ్యాప్తంగా పేరు ప్రత్యేకతలు ఉన్న ఆ ఎమ్మెల్యే అల్లుడు జోలికి వెళితే తమకు సమస్యలు తప్పవని అధికారులు బెదిరిపోతున్నారు.అలాగే ఆ అల్లుడు కూడా తన మామ ఎమ్మెల్యే అంటూ అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం.అప్పుడు చేపడుతున్న నిర్మాణంపై స్థానిక ప్రజలు అలాగే ప్రతిపక్ష పార్టీ నేతలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.తమకు సంబంధం లేని విషయంగా వారు పరిగణిస్తున్నారు.తెగించి దూకుడుగా తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తే తమ ఉద్యోగాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుందని అధికారులు వెనకడుగు వేస్తున్నారు.

### పేదలకు తప్ప నాయకులకు చట్టాలు వర్తించవా ?..

ఎమ్మెల్యే అల్లుడు చేపడుతున్న అక్రమ నిర్మాణం పై అధికారులు చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు.అదే సామాన్యుడు చేస్తే హడావిడి చేసి ఆ నిర్మాణాన్ని తక్షణమే తొలగిస్తారని పేదలకు ఒక చట్టం, ఉన్నవాళ్ళకు మరొక చట్టమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఎమ్మెల్యే అల్లుడు నిర్మాణం కావడంతో అటుపక్కకి కన్నెత్తి చూడడానికి ధైర్యం చాలక ప్లానింగ్ నియమ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణం చేస్తున్నప్పటికీని అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారని ఆరోపిస్తున్నారు. అధికారానికి అధికారులు దాసోహం అయిపోయారని విమర్శిస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తిగా టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా బి.ఆర్.టి.సి రోడ్డు ఆక్రమించి నిర్మాణం జరిగిన తరుణంలో నిర్మాణంపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం గల కారణాలు ప్లానింగ్ అధికారులు తెలియపరచలేకపోయారని అంటున్నారు. ఈ యొక్క ఆక్రమించి నిర్మాణం చేస్తున్న 25 అడుగుల రోడ్డు వైన్డింగ్లో ఉన్న నిర్మాణాన్ని తొలగించాలని, వ్యక్తిగత నివాసయోగ్యమైన అనుమతులతో మాత్రమే నిర్మాణాన్ని చేపట్టాలని, కమర్షియల్ నిర్మాణంగా అనుమతులు లేవు కనుక నిర్మాణం పై పూర్తి చర్యలు జీవీఎంసీ కమిషనర్ తీసుకోవాలని బాధ్యతారహితంగా విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అందరికీ ఒకే రకమైన ప్లానింగ్ నియమ నిబంధనలు అమలు పరచాలని స్థానికులు కమిషనర్ ను డిమాండ్ చేస్తున్నారు.

# ఫ్రాంక్ కాల్‌తో చెలరేగిన ఘర్షణ..

**మధురవాడ, జనవరి 3, మేజర్‌న్యూస్:** మధురవాడ ఆకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు, పీఎంపాలెం సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల మధ్య ఫ్రాంక్ కాల్ విషయమై తలెత్తిన వివాదం శనివారం తీవ్ర ఘర్షణకు దారితీసింది. తొలుత ఇద్దరు స్నేహితుల మధ్య మొదలైన వివాదం, క్రమేణా రెండు విద్యార్థి వర్గాల మధ్య ఘర్షణగా మారి ఉద్రిక్తతను సృష్టించింది.ఈ ఘటనలో చంద్రంపాలెంకు చెందిన ఆకాష్ జూనియర్ కళాశాల ఇంటర్ సెకండియర్ (ఎంపీసీ) విద్యార్థి పోతిన తరుణ్ తీవ్రంగా గాయపడ్డాడు.దాడిలో తరుణ్ కంటికి గాయం కావడంతో చికిత్స నిమిత్తం నగరంలోని ఒక ప్రైవేట్ కంటి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది.పీఎంపాలెం సీఐ బాలక్రిష్ణ చెప్పిన వివరాలు ప్రకారం.. తరుణ్, ధీరజ్ ఇద్దరూ 10వ తరగతి వరకు ఒక ప్రైవేట్ పాఠశాలలో క్లాస్‌మేట్స్‌గా చదువుకున్నారు. అనంతరం వేర్వేరు కళాశాలలో చేరినా వారి స్నేహం కొనసాగింది. అయితే ఇటీవల జరిగిన ఒక ఫ్రాంక్ కాల్ విషయమై ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ క్రమంలో ధీరజ్, తరుణ్‌పై దాడి చేసేందుకు ప్రణాళిక రచించి మద్దిలపాలెం నుంచి కొందరు యువకులను రప్పించి దాడికి పాల్పడినట్లు సహచర విద్యార్థులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ సంతోష్ నేతృత్వంలోని పోలీస్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసులను చూసిన కొందరు విద్యార్థులు అక్కడి నుంచి పారిపోగా, మరికొందరిని అదుపులోకి తీసుకుని విచారించారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులను పీఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించి ప్రశ్నిస్తున్నారు.ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న తరుణ్ తండ్రి పీఎంపాలెం పోలీసులను ఆశ్రయించగా, ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేస్తామని సీఐ బాలకృష్ణ తెలిపారు. కేసు నమోదు అనంతరం ఎస్ఐ సంతోష్ నేతృత్వంలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# అభివృద్ధికి క్షేత్ర స్థాయి పర్యటన

**విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:** శనివారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ లు, ఎలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ కుమార్ తో కలిసి నియోజక వర్గం రాంబిల్లి మండలం లోని హరిపురం, పంచదార్ల మరియు మునగపాక మండలంలోని చెర్లోపాలెం గ్రామాల్లో అభివృద్ధికి అవకాశం ఉన్న భూములను పరిశీలించారు. తదుపరి అసంపూర్తిగా మిగిలి ఉన్న చౌడువాడ ఎంఐజీ లేఔట్ నందు పనులను పరిశీలించి సత్వరమే అన్నివిధాలుగా పూర్తి చేసి లేఅవుట్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ తేజ్ భరత్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ఎస్టేట్ అధికారి దయానిధి, ప్రధాన ప్రణాళికాధికారిణి శిల్పా, కార్యనిర్వహక ఇంజనీర్ రాంబాబు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ నూతన కార్యవర్గం..సిద్ధం..

- విశాఖ భద్రతకు బలమైన అడుగు
- విసిఎస్సి నూతన కమిటీ చైర్మన్ గా డాక్టర్ శంఖబత్రబాగ్చి నియామకం
- ప్రజల్లో చైతన్యం కోసం ముందడుగు
- విద్యార్థుల కు అవగాహన కార్యక్రమాలు..

విశాఖ క్రైం ,మేజర్ న్యూస్

విశాఖపట్నం నగరంలో పోలీస్‌ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది.విశాఖ పోలీస్ కమిషనర్ సొసైటీ ఫర్ విశాఖ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆధ్వర్యంలో ఈ కార్యవర్గం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ, విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ మరింత బలోపేతం చేసి నగర పౌరులకు అర్థవంతమైన మద్దతు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములుగా చేసుకుని సమాజంలో సానుకూల మార్పును తీసుకురావడానికి కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.నూతన నాయకత్వ బృందం విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్‌గా డాక్టర్ శంఖబ్రత బాగ్చీ వ్యవహరిస్తుండగా, డైరెక్టర్‌గా జి. సాంబశివరావు,సెక్రటరీగా డాక్టర్ పాండురంగ ప్రసాద్, ట్రెజరర్‌గా శ్రీ వైట్ల శ్రీనివాస్, కన్వీనర్‌గా డాక్టర్ రాజ్‌కమల్ నియమితులయ్యారు.సెక్రటేరియట్ హెడ్ అసోసియేట్ డైరెక్టర్‌గా సీమా సిక్రి బాధ్యతలు చేపట్టారు.ఫోరమ్ స్థాయిలో సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ జాయింట్ సెక్రటరీగా కిషోర్ దాసరి,మహిళా అండ్ శిశు సంరక్షణ ఫోరమ్ జాయింట్ సెక్రటరీగా ఎం. లక్ష్మి, ట్రాఫిక్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీగా బాల సతీష్ నియమితులయ్యారు. యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ నియామకం త్వరలో చేపట్టనున్నట్లు సీపీ తెలిపారు.ఈ సందర్భంగా మాజీ కార్యవర్గ సభ్యులైన శ్రీధర్ కోసరాజు,ఎ. కృష్ణ బాలాజీ, ఆర్. ఎల్. నారాయణ, లక్ష్మి ముక్కవల్లి ధీరజ్ ఎదుబెల్లి అందించిన సేవలను కౌన్సిల్ అభినందించింది.ఐదు ఫోరమ్‌లు కీలక కార్యక్రమాలు విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక ఫోరమ్‌లను ఏర్పాటు చేసి, నగర వ్యాప్తంగా ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు చేపట్టనున్నారు.ఫ్లాగ్‌షిప్ కార్యక్రమంగా పోలీస్ కమిషనర్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ ను ప్రారంభించి, పాఠశాలలు, కళాశాలలు, కార్పొరేట్ సంస్థలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లలో వారానికోసారి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ ద్వారా సైబర్ మోసాలు, ఫిషింగ్, ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులను 'సైబర్ వారియర్స్'గా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.మహిళా అండ్ శిశు సంరక్షణ ఫోరమ్ ద్వారా పోక్సో చట్టం, 'గుడ్ టచ్‌బ్యాడ్ టచ్', పిల్లల హక్కులపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు.ట్రాఫిక్ ఫోరమ్ ద్వారా 'జూనియర్ కాప్' కార్యక్రమం కింద పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై శిక్షణ ఇవ్వనున్నారు.యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్ ద్వారా మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యలపై యువతకు అవగాహన కల్పించి, డ్రగ్స్ లేని సమాజ నిర్మాణానికి కృషి చేయనున్నారు.పోలీస్‌ప్రజల మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ, పౌర భద్రతను మెరుగుపరచడమే విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధాన లక్ష్యమని నాయకత్వ బృందం స్పష్టం చేసింది.






## పెన్షనర్ కార్యాలయానికి వాటర్ ప్రూఫ్



**విజయనగరం కార్పొరేషన్ జనవరి 3: మేజర్ న్యూస్ :** విజయనగరం బ్యాంకు ఉద్యోగుల పెన్షనర్ కార్యాలయానికి రిటైర్డ్ ఎల్‌డిఎం శ్రీనివాసరావు వాటర్ ప్రూఫ్‌ను ఉచిత కానుకగా అందజే శారు. పాడైన ఈ కార్యాలయాన్ని ఎస్ బిఐ విజయనగరం రీజనల్ మేనేజర్ సురేష్‌బాబు సుందరంగా తీర్చిదిద్దారు. పెన్షనర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. ఈ సంద ర్భంగా సురేష్ బాబు పెన్షనర్ కార్యాలయానికి రిటైర్డ్ ఎల్‌డిఎం శ్రీనివాస రావు ఉచితంగా వాటర్ ప్రూఫ్ అందించడం అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్‌చారి, ఎస్‌బిఐ ఉద్యోగుల సంఘం జోనల్ సెక్రటరీ రమేష్ పాల్గొన్నారు.

# నేడే భోగాపురంలో విమానం ట్రైల్ రన్

### - ప్రారంభించనున్న మంత్రి రామ్మోహన్ నాయుడు - మారనున్న ఉత్తరాంధ్రా ముఖచిత్రం



విజయనగరం జిల్లాలో తలమానికంగా నిర్మాణంలో ఉన్న భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచ చిత్రపటంలో ఒక ప్రాముఖ్యత సంతరించుకో బోతోంది. ఉత్తరాంధ్ర వాసుల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ట్రైల్ రన్‌గా జనవరి 4న తొలి వాణిజ్య విమానం దిగనుంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈ ఎయిర్ ఇండియా విమానం ఉదయం 11 గంటలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర విమానయాన శాఖ అధికారులతో రానుంది. ఈ ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈ మే నెల నుండే ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రభాకర్రావు వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారుతుంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ తిరగబోతోంది. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట రూపుదిద్దుకుంటున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇప్పుడు శరవేగంగా వాస్తవ రూపం దాల్చుతోంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో పనులు ఊహించని వేగంతో సాగుతూ అనుకున్న కన్నా ముందే సిద్ధం అయ్యింది. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రామ్ సుందర్‌రెడ్డి ప్రతి నెలా పర్యవేక్షిస్తూ పనుల పురోగతిపై సమీక్ష మౌలిక వసతుల కల్పన వేగంగా జరిగేలా చూసారు. ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ బాగుంటే కొత్త ఐటి కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంది. ఇది స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను తెచ్చిపెడుతుంది. భోగాపురం అందుబాటులోకి వస్తే రుషికొండ, భీమిలి బీచ్‌లు, అరకు వంటి పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది. దీనివల్ల స్థానిక



హస్తకళలు, వ్యాపారాలకు మంచి గిరాకీ లభిస్తుంది. భోగాపురం అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌లా పనిచేయనుంది. అంతేగాక ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ కళను ఆపాదించనుంది. అల్లూరి కీర్తి ఆకాశవీధుల్లో పయనించనుంది. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న భోగాపురం విమానాశ్రయం ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ప్రపంచ ప్రసిద్ధ జీఎంఆర్ గ్రూప్ ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తోంది. దీనికి పౌర పనుల కాంట్రాక్టును ఎల్ &టి సంస్థ చేపట్టింది. వీరు 40 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు చేపడతారు. సుమారు 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేను ఇక్కడ నిర్మిస్తున్నారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలోనే అతిపెద్ద విమానాలైన ఎయిర్ బస్ ఎ380, బోయింగ్ 47-8 వంటి భారీ విమానాలు వైడ్-బాడీ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవగలవు.

## 3కె ఎమ్ వాక్ విజయవంతం

### డ్రగ్స్ నిర్మూలనంకు ప్రతిని పూనుదాం : డిఎస్పీ భవ్య రెడ్డి




**బొబ్బిలి, జనవరి 03: మేజర్ న్యూస్ :** డ్రగ్స్ (మత్తు పదార్థాల) నిర్మూలనకు బొబ్బిలి పోలీస్ శాఖ పట్టణ మరియు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్, నారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన 3కె ఎమ్ వాక్ దాన్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీమతి భవ్యరెడ్డి తో పాటుసి ఐ, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది ,యువత, విద్యార్థులు పట్టణ ప్రముఖులతో రాజా కాలేజీ నుండి ప్రారంభమై న వాక్ దాన్ అంబేద్కర్ బొమ్మ, ఎన్ టి ఆర్ కూడలి ,రెండు కోటల మధ్యగా వేణుగోపాల ఆలయం, వాటర్ ట్యాంక్ మున్సిపల్ కార్యాలయం, పాతపెట్రోల్ బంక్ మీదుగా రైల్వే స్టేషన్ జంక్షన్, బస్ కాంప్లెక్స్ కూడలి ,సాయి బాబా గుడి మీదుగా రాజా కాలేజీకి వరకు వాక్ దాన్ నిర్వహించారు. అనంతరం బొబ్బిలి డి ఎస్ పి శ్రీమతి భవ్య రెడ్డి విద్యార్థులను ,యువతను, వివిధ సంస్థల సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్ నిర్మూలనం కు చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా 3 కె ఎమ్ వాక్ దాన్ నిర్వహిస్తున్నామన్నారు. విశాఖ రీజియన్ లో డ్రగ్స్ నిర్మూలనం కోరుతూ ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ షుమారు వెయ్యి కిలోమీటర్ల మేర సైకిల్ ర్యాలీలు నిర్వహించామన్నారు. డ్రగ్స్ కి దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ కలిగి ఉండటం, రవాణా చేయటం, దాన్ని ఉపయోగించటం నేరమని అన్నారు. డ్రగ్ కి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీస్ వర్గాలకు తెలియచేయాలన్నారు. డ్రగ్స్ కు నిర్మూలనకు ప్రతిన పూనాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ, కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు, కారుణ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు రమణ మూర్తి, మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు రెవల్ల కిరణ్ కుమార్ బొబ్బిలి ,రామభద్రపురం,బాడంగి, తెర్లాక్రీ పోలీస్ స్టేషన్ ల ఎస్ ఐ రమేష్, ప్రసాద్, తార కేశ్వర రావు, పోలీస్ సిబ్బంది కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గొలుసు దుకాణాలపై దాడులు

### 180 ఎమ్మెల్ మద్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు



**పూసపాటిరేగ, జనవరి 3, మేజర్ న్యూస్ :** భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న పూసపాటిరేగ మండలంలోని ఆశాఖ అధికార సిబ్బంది శనివారం దాడులను నిర్వహించారు. పసుపంలో అనధికారికంగా నిర్వహించిన మద్యం దాడుల్లో ఓ వ్యక్తి నుంచి ఏడు మద్యం సీసాలను 180 ఎం ఎల్ పరిమాణం మద్యాన్ని పట్టుకొని గొలుసు దుకాణ నిర్వాహకుడిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఎవరైనా అనాధికారిక మద్యం దుకాణాలను నిర్వహించిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన అటువంటి జరిమానాలను నిర్వహించడమే కాకుండా జైలు శిక్షలను కూడా విధించడం జరుగుతుందని సీఐ రవికుమార్ హెచ్చరించారు.

# సీఎం సహాయనిది పేదల పెన్నిధి

### - 41మంది బాధితులకు రూ. 22.49లక్షల పంపిణీ - ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు





**భోగాపురం, జనవరి 04: మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిట ఒక వరం లాంటిదని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల తెదేపా ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో 41 మంది లబ్ధిదారులకు రూ. 22.49 లక్షల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం లాంటిదన్నారు. అధికారం లోనికి వచ్చిన 16 నెలల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గంలో నా చేతుల ద్వారా నేటికి 95మంది బాధితులకు రూ.65.99 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. పేదవాడికి మెరుగైన వైద్యం అందివ్వాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి పతివాడ అప్పలనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకర్రావు, నగర పంచాయతీ అధ్యక్షులు లంక అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ గేదల రాజారావు, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, పార్లమెంట్ అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లు పిడుగు తోటరావు, దాసరి అప్పలస్వామి, ఎంపీటీసీ తాత తదితరులు పాల్గొన్నారు

# అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు



**ఇచ్ఛాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** ఇచ్ఛాపురంలో అట్టహాసంగా 'అభ్యుదయం' సైకిల్ యాత్ర ముగింపు వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగాఇచ్ఛాపురంలో అభ్యుదయం 'పైలాన్'ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, హోం మంత్రి అనిత. పైలాన్ ఆవిష్కరణ అనంతరం సైకిల్ తొక్కుతూ సభా ప్రాంగణానికి చేరుకున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులు.ముగింపు సభలో పాల్గొన్న ఎంపీ రామ్మోహన్ నాయుడు, హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు నడుకుదుటి ఈశ్వరరావు, బగ్గు రమణమూర్తి. కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి.అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ఎస్పీలు తుహిన్ సిన్హా, ఏఆర్ దామోదర్, మాధవరెడ్డి హాజరు.పోలీస్ శాఖలు, ఆదిత్య కాలేజ్, ఈగల్, =జీఖఖు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను సందర్శించిన మంత్రులు. స్లోగన్లతో హోరెత్తించిన వేలాది మంది విద్యార్థులు, యువత. 'డ్రగ్స్ వద్దు బ్రో'.. మత్తు రహిత సమాజం కోసం గళమెత్తిన అభ్యుదయం యాత్ర. లి మత్తు పదార్థాల సమాచారం కోసం 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని పోలీసుల పిలుపు. స్టేట్ వాట్సాప్ హెల్ప్ లైన్ 8977781972 ద్వారా గంజాయిపై ఫిర్యాదులు చేయాలని సూచన.సంకల్పంతో సాగుదాం – డ్రగ్స్‌ను పారదోలుదాం అంటూ మంత్రులు, అధికారుల పిలుపు.

# రహదారులపైనే ఇసుక పట్టించుకోని అధికారులు

**– జేఆర్ పురం పంచాయతీలో పెరుగుతున్న ప్రమాదాలు**

**– ఇల్లు నిర్మించిన వారు సంవత్సరాల తరబడి రోడ్లపై ఇసుక మెటీరియల్ వలన ప్రమాదాలకు నిలయంగా జేఆర్ పురం**



రణస్థలం, జనవరి 2, మేజర్ న్యూస్:జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న జేఆర్ పురం పంచాయతీ పరిధిలో ఉన్న రహదారులు ఇసుక పేరుకుపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. జే ఆర్ పురం పంచాయతీ మండల కేంద్రం మరియు జాతీయ రహదారికి అనుకొని ఉండటం వలన నిత్యము వాహనాలతో జనాలతో రద్దీగా ఉంటుంది. జాతీయ రహదారి నుంచి రామ్ తీర్థాలు వెళ్లే రోడ్డు, రణస్థలం వెళ్లే రహదారి సీతం వలస వెళ్లే రహదారి, తాసిల్దార్ కార్యాలయం కి వెళ్లే రహదారులు నిత్యము వాహనాలు జనాలతో రద్దీగా ఉంటుంది. ఈ ప్రధాన దారులలో ఇసుక ఉండటం వలన ద్విచక్ర వాహనాలు ఇసుక వలన స్కిప్ అయ్యి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ రహదారుల ప్రక్కన ఇల్లు నిర్మించిన వారు నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా మిగిలిన ఇసుకను సంవత్సరాల తరబడి రోడ్లపైనే ఉంచడం వలన రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి.ముఖ్యంగా రోడ్డు పక్కన, మలుపుల వద్ద, జాతీయ రహదారి సర్వీస్ రోడ్లపై ఇసుక కుప్పలు ఉండటం వల్ల ద్విచక్ర వాహనదారులు స్కిడ్ అయి పడిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో ఇసుక మట్టిగా మారి మరింత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, పంచాయతీ యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. రోడ్లపై ఇసుక నిల్వ చేయడం చట్టవిరుద్ధమని, వెంటనే తొలగించడంతో పాటు బాధ్యులపై జరిమానాలు విధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా పంచాయతీ, పోలీస్, జాతీయ రహదారి అధికారులు స్పందించి రహదారులను సురక్షితంగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నృత్య ప్రదర్శనలో 'భవిత' విద్యార్థుల ప్రతిభ



**ఆమదాలవలస, జనవరి 3, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణం భవిత పాఠశాలకు చెందిన 2, 4వ తరగతుల విద్యార్థినులు బెండి అక్షర, బెండి ఆరాధ్య ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. భారత్ ఆర్ట్స్ అకాడమి, తెలంగాణ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కూచిపూడి నృత్య ప్రదర్శనలో వేలాది మంది విద్యార్థినులు పాల్గొని తమ ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో పట్టణంలోని భవిత పాఠశాలకు చెందిన బెండి అక్షర, బెండి ఆరాధ్య కూడా పాల్గొని తమ ప్రతిభను చాటారు. వీరికి నిర్వాహకులు ప్రశంసాపత్రంతో పాటు షీల్డ్‌లు అందించి సన్మానించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు, డైరెక్టర్ ఎస్.సునీత, హెచ్ఎం కె.వెంకటేశ్వరరావుతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం అభినందించారు. భవిష్యత్‌లో నృత్య ప్రదర్శనల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

# ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా గోడ కూలి మహిళ మృతి

**పలాస/మందస, జనవరి 3, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం మందస మండలం బేతాళపురం గ్రామంలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది.ఇంటి నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో మట్టి గోడ అకస్మాత్తుగా కూలి పడటంతో ఒక మహిళ మృతి చెందగా,మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.గ్రామానికి చెందిన బచ్చల.కాంతమ్మ (35) ఇంటి నిర్మాణ పనుల్లో కూలీగా పనిచేస్తుండగా గోడ కూలి ఆమెపై పడింది.ఈ ప్రమాదంలో ఆమె సంఘటన స్థలంలోనే మృతి చెందింది.అదే సమయంలో అక్కడే ఉన్న కీలు.కనకదుర్గ కు బలమైన గాయాలు కావడంతో వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం హరిపురం సీహెచ్‌సీకి తరలించారు. ఈ దుర్ఘటనతో బేతాళపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న మందస పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నరసన్నపేట, జనవరి 3, మేజర్‌న్యూస్:** తంబకాయజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకరన్ శనివారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అమలవుతున్న వందరోజుల ప్రణాళిక అమల తీరును పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పాఠశాల యొక్క మౌలిక వసతులు గురించి విద్యార్థులకు నేరుగా అడిగి తెలుసుకోవడం జరిగింది. 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విధానం అడిగి తెలుసుకుని వారి నోట్ బుక్ లను పరిశీలించి సంతృప్తి చెందారు. పబ్లిక్ పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తల కోసం కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాశ్వత భూ సమస్య పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**– ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీష**



**పలాస, జనవరి 3, మేజర్‌న్యూస్:** శాశ్వత భూ సమస్య పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీష అన్నారు.శనివారం వజ్రపుకొత్తూరు మండలం పల్లిసారధి గ్రామంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామసభలో ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు.గత జగన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు వారి యొక్క భూములు విషయంలో పట్టాదార్ పాస్ పుస్తకాల్లో జగన్మోహన్ రెడ్డి ఫోటోలు తో సహా వైఎస్సార్ జగన్ మోహన్ రెడ్డి భూహక్కు పత్రాలు అని చెప్పి ప్రతి పేజీలో తన యొక్క ఫోటోలను ముద్రించి వైసిపి రంగులతో కూడిన పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది.వీటి పైన ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత రావడమే కాకుండా గత సాధారణ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి, మంత్రి లోకేష్ దృష్టికి ప్రజలు తీసుకువెళ్లగా ఈ సమస్య అయితే ఆనాడే ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది.మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రలతో కూడిన ఏ విధమైన తప్పులు లేకుండా భూహక్కుదారులకు ఎవరి ఫోటోలు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని ఏదైతే మాట ఇచ్చారో ఆ మాట నిలబెట్టుకోవడం కోసం ఈ నూతన సంవత్సరంలో మొదటి రోజు నుంచి తొమ్మిదవ తేదీ వరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి నాయకులు అధికారుల సమక్షంలో ప్రజలకు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధపడిందన ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్,ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,రాష్ట్ర తెలుగు యువత ఉపాధక్షుడు బుల్లోజు శశిభూషణ్ ,రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది,కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# నగరంలో సందడి చేసిన ఆదివాసీ యువత



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 3, మేజర్‌న్యూస్:** జాతీయ గిరిజన యువజన సమయంలో పాల్గొన్న ఆదివాసీ యువత మహా నగరంలోని కీలక విభాగాలను సందర్శించింది. నాలుగు రోజులుగా నగరంలో జరుగుతున్న 17 వ జాతీయ గిరిజన యువజన సమ్మేళనంలో భాగంగా ఆదివాసి యువతీ యువకులు శుక్ర, శనివారం రెండు రోజులపాటు నగరంలో సందడి చేశారు. భారత నావికాదళం, హిందుస్తాన్ పెట్రోలింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ రిఫైనరీ, ఎన్.ఎస్.టి.ఎల్., హెచ్ పి.సి.ఎల్. స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్, 198 సి.ఆర్.పి.ఎఫ్. బెటాలియన్, ఐఎన్ఎస్ కురుసుర జలాంతర్గామి, యుద్ధ విమానం, హెలికాప్టర్ మ్యూజియం సందర్శించారు. ముందుగా సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకుంది. కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో 17 వ గిరిజన యువజన సమ్మేళనం డిసెంబర్ 31 న ప్రారంభమైంది. గీతం డీమ్డ్ యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న యువజన సమయంలో చత్తీస్గడ్, జార్ఖండ్ ఒడిశా ఈ మూడు రాష్ట్రాల యువతీ యువకులు పాల్గొన్నారు. చతిస్గడ్ లోని దంతవాడ, కాన్కర్, మొహల్లా మాన్పూర్, సుక్మా జిల్లాలు, ఝూర్ఖండ్ రాష్ట్రంలోని వెస్ట్ సింగ్భూ , ఒడిశాలోని కాంద మాల్ జిల్లా మొత్తం ఆరు జిల్లాల నుంచి వంద మంది యువతులు, మరో వంద మంది యువకులు సమయంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా శనివారం నౌక దళం లోని ఐఎన్ఎస్ మైసూర్ యుద్ధ నౌకను యువత సందర్శించింది. నేవీ సిబ్బంది స్వాగతం పలికి నౌక గురించి వివరించారు. తొలిసారిగా యుద్ధనౌకులను చూసిన ఆదివాసి యువత సంభమాశ్చర్యాలకు గురైంది. అంతకు ముందు హెచ్.పి. సి. ఎల్. విశాఖ రిఫైనరీ సందర్శించింది. సాయంత్రం ఐ ఎన్ ఎస్ కురుసుర జలాంతర్గామి, హెలికాప్టర్ మ్యూజియం తిలకించింది. శుక్రవారం నావికా శాస్త్ర విజ్ఞాన ప్రయోగశాల (ఎన్.ఎస్.టి.ఎల్.) ను సందర్శించింది. నీటి అడుగున ఆయుధాలైన టార్పెడోలు, లాంచర్‌లను అభివృద్ధి, ప్రయోగాల గురించి శాస్రవేత్తలు వివరించారు. పరిశోధన సౌకర్యాలైనా హై-స్పీడ్ టోయింగ్ ట్యాంక్, విండ్ టన్నెల్, కేవిటేషన్ టన్నెల్‌ల గురించి కూడా తెలియజేశారు. అండర్ వాటర్ వెహికల్స్ గురించి కూడా తెలియజేశారు. సముద్రపు అడుగున ప్రయాణించే టార్పెడో లు, లాంచర్ల గురించి శాస్త్రవేత్తలు యువతకు వివరించారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉన్న హెచ్. పి. సి. ఎల్. స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ను ఆదివాసి యువత సందర్శించింది. ఆ సంస్థ జనరల్ మేనేజర్ పి. విజయ్ కుమార్ ఇతర అధికారులు యువతకు స్వాగతం పలికారు. స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ అందిస్తున్న వివిధ కోర్సుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మూడు అంతస్తులో ఉన్న వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ తరగతులను ఆదివాసీ యువత సందర్శించింది. సాయంత్రం 198 వ సిఆర్పిఎఫ్ బెటాలియన్ సందర్శించింది. పిస్టల్, లైట్ మిషన్ గన్, హెవీ మిషన్ గన్, ఏకే 47, సహా వివిధ రకాల తుపాకులు, లాంచర్లు, స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన అత్యంత ఆధునిక తుపాకులను ప్రదర్శించారు. వాటి గురించి సిబ్బంది వివరించారు. బైనాక్యులర్, కాంపస్, జిపిఎస్ వీటి గురించి కూడా తెలియజేశారు. మేరా యువభారతి డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు సారధ్యంలో ఆ సంస్థ సిబ్బంది, వివిధ జిల్లాల నుంచి ఎస్కార్ట్ గా వచ్చిన పారా మిలటరీ దళాల సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి 5 నుంచి సెంటనరీ క్రికెట్ పురుషుల టోర్నమెంట్ ప్రారంభం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 3, మేజర్‌న్యూస్:** జనవరి 5 నుంచి సెంటనరీ క్రికెట్ పురుషుల టోర్నమెంట్ ప్రారంభం అవుతుందని పూల్ డి సంబంధించి అనకాపల్లి ఎఎంఎఎల్ కళాశాలల క్రీడా మైధానంలో జరుగుతాయన్నారు. ఇక్కడ 18 క్రీడా జట్లు పాల్గొంటున్నట్లు ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఎఎం ఎఎల్ కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ కెవిఎస్ నాయుడు, సెంటనరీ క్రికెట్ జట్లు సంప్రదించవచ్చున్నారు. అలాగే పూల్ సి సంబంధించి ఎం.ఆర్ కళాశాల విజయనగరం క్రీడా మైధానంలో జరుగుతాయన్నారు. డాక్టర్ వాసుదేవరాజు ను కళాశాల జట్లు సంప్రదించ వచ్చున్నారు. ఇప్పటికే పూల్ సి, డిలు మ్యాచ్లు కరారు కాగా, త్వరలో ఎ.బి పూల్ సంబంధించి మ్యాచ్లు త్వరలో ఏయూ క్రీడా మైధానంలో జరగనున్నాయని ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు..

# జాతీయ అధ్యాపక దినోత్సవ వేడుకలు



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 3, మేజర్‌న్యూస్:** మూమెంట్ 21 ఆధ్వర్యంలో శనివారం నాడు ఆంధ్ర యూనివర్సిటీలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర క్రాంతి జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని జాతీయ అధ్యాపక దినోత్సవంగా నిర్వహించారు. మొదటిగా అమ్మ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల అలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మూమెంట్ 21 విశాఖపట్నం జిల్లా కోఆర్డినేటర్ బెన్నీ శివకుమార్ అధ్యక్షత వహించి సావిత్రిబాయి పూలే జీవితంలోనీ ముఖ్య ఘట్టాలను భారతదేశపు మొట్టమొదటి అధ్యాపకురాలుగా హెడ్మాస్టర్ గా రచయితగా మహిళల కోసం అణగారిన వర్గాల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసిన విద్యావేత్తగా పోరాటశీలిగా ఆమె గొప్పతనాన్ని వివరించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమన్ జెనెటిక్స్ హెడ్ ప్రొఫెసర్ సుధాకర్ మాట్లాడుతూ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్లో విద్య ఉద్యోగ రంగాలలో మహిళల శాతం పెరిగినది అంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే పోరాటమని తెలియజేశారు. ఏ యూ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హెడ్, ప్రొఫెసర్ షారోన్ రాజ్ మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలన దగ్గర నుంచి ఇప్పటివరకు వచ్చిన విద్యాసంస్కరణల గురించి సావిత్రిబాయి పూలే జ్యోతిబాయి పూలే త్యాగాలను వివరించి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో విద్యాహక్కును ఏ విధంగా పొందుపరిచారో తెలియపరిచారు. డిపార్ట్మెంట్ ఆఫ్ మెరైన్ లివింగ్ రిసోర్స్, హెడ్ ప్రొఫెసర్ రమేష్ డాక్టర్ ముసుకు ప్రసాద్, డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ హరిబాబు, డాక్టర్ రతన్ రాజు, రాంబాబు, పి. ప్రసాద్, డాక్టర్ హరి తదితరులు వున్నారు.

# ఫిబ్రవరి నాటికి రేవళ్లపాలెం రోడ్డు విస్తరణ గంటా



**మధురవాడ, జనవరి 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 6 వార్డు రేవళ్లపాలెం రోడ్డు విస్తరణ పనులు వచ్చే నెలలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి అసంపూర్ణంగా ఉన్న రేవళ్లపాలెం మెయిన్ రోడ్డు ను సందర్శించారు. పెండింగ్ లో ఉన్న 13 టీడీఆర్ లను ఇచ్చేస్తే రోడ్డు పనులకు ఆటంకం తొలగిపోయినట్లేనని జీవీఎంసీ సిబ్బంది చెప్పారు. వీటిలో ఏడు టీడీఆర్ లకు లాంటి ఇబ్బందులు లేవని.. రెవిన్యూ సర్వే చేయిస్తే మరో 5 టీడీఆర్ విడుదలకు ఇబ్బంది ఉండదన్నారు. 140 గజాల సైట్ వ్యవహారం కోర్టులో ఉందని చెప్పారు. ఈ దశలో గంటా జోక్యం చేసుకుని రోడ్డు విస్తరణ పూర్తి కావాలంటే ఒక్క టీడీఆర్ కూడా పెండింగ్ లో ఉండకూడని స్పష్టం చేశారు. ఫిబ్రవరిలో గ్రామ పండగ ఉందని, ఆలోపే రోడ్డు విస్తరణ పూర్తి చేయాలన్నారు. అలాగే నేరుగా నేషనల్ హైవే కు కలిసే మాస్టర్ ప్లాన్ రోడ్డు పూర్తి చేయాలంటే దివీస్ స్థలాన్ని సేకరించాల్సి ఉంటుందని.. లేని పక్షంలో ప్రత్యామ్నాయ రోడ్డు విస్తరణకు ఎంత భూమి పోతుందో అంచనా వేయాలని టౌన్ ప్లానింగ్ డీసీపీ హరిదాసు కు సూచించారు. మధురవాడ, భీమిలి ఈనెల 6 వ తేదీన కమిషనర్, పరిపాలనా విభాగాధిపతులతో సమావేశం కానున్నట్టు వెల్లడించారు. జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, మన్యాల సోంబాబు, నాగోతి వెంకట్రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతం వైద్య విద్యార్థుల పెద్దమనసు



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 3, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కు అనుబంధంగా గల జిమ్సర్ వైద్య కళాశాలలో ఎమ్.బి.బి.ఎస్. విద్యను అభ్యసిస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు నగరంలోని వివిధ ప్రాంతాలలో రాత్రి సమయంలో తిరుగుతూ బిచ్చగాళ్ళు, రోజు కూలీలకు దప్పట్లను పంపిణీ చేశారు. నగరంలో రాత్రి ఉష్ణో గ్రతలు పడిపోతుండటం, ఏ విధమైన రక్షణ లేకుండా బస్ షెల్టర్లు, రహదారుల పక్క వణికిపోతూ అవస్థలు పడుతున్న వారిని చూసి చలించిపోయిన విద్యార్థులు వందకు పైగా దుప్పట్లను కొనుగోలు చేసి శుక్ర, శనివారాలలో నగరమంతా తిరిగి వాటిని అంజేశారు. జిమ్సర్ జాతీయ సేవా పథకం( ఎన్.ఎస్.ఎస్) తరపున చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సేవాభావ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమణరావు అభినందించారు.

## ఏయూ మహిళల బేస్ బాల్ జట్టు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళల బేస్ బాల్ జట్టు ఎంపిక జరిగింది. బేస్ బాల్ మహిళా జట్టు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి పాల్గొన నుంది. ఈ పోటీలు మహారాష్ట్రలో పూనే బారామతి టీసీ కళాశాల ।బారామతి జిల్లా పూనే లో జనవరి 6వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు ఆల్ ఇండియా యూనివర్శిటి బేస్ బాల్ మహిళల పోటీలు జరగనున్నాయని ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆచార్య ఎ. పల్లవి తెలిపారు. ఈసందర్భంగా బేస్ బాల్ మహిళా జట్టు క్రీడాకారులను అభినందించారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం జిమ్నాజియంలో జరిగిన కార్యక్రమంలో బేస్ బాల్ జట్టు తోపాటు కోచ్ గౌన్నాకాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రిన్సపల్ కరుణ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇల్లు పట్టాలను అందజేస్తాం

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు**



**ఆరిలోవ, జనవరి 3, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 లో భాగంగా ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ స్కీమ్ పథకానికి అర్హులైన లబ్ధిదారులందరూ అప్లై చేసుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా శనివారం తోట గరువు ఎన్ని దుర్గ మాంబ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక ప్రజలకు అర్బన్ హౌసింగ్ స్కీం పై అవగాహన కల్పించారు. 30 గజాల నుంచి 70 గజాల లోపు స్థలం ఉన్నవారు ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ స్కీంకు అర్హులన్నారు. తద్వారా 2.5 లక్షల రూపాయల ప్రభుత్వ ఋణం మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతి పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను అందిపిచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 68 మంది లబ్ధిదారులకు హౌసింగ్ స్కీమ్ ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు, 13 వ వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, టిడిపి నాయకులు కాకి గంగరాజు, బుడుమూరి గోవింద్, ముగడ రాజారావు, గాడు అప్పలనాయుడు, పి. ధర్మారావు, టి.బాలస్వామి, రాగతి అచ్యుతరావు, రేఖ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు కేవలం భాష కాదు అది మన జీవన సంస్కృతి

: స్పీకర్ అయ్యన్నపాత్రుడు - చందమామను చూపే రోజులు పోయి.. సెల్ ఫోన్లు చూపిస్తూ అన్నం తినిపిస్తున్నారు - పల్లెల్లో పండుగల వాతావరణం కనుమరుగవుతుండటం బాధాకరంలి తెలుగు మహాసభల తీర్మానాలను అసెంబ్లీలో చర్చించి అమలు చేస్తాం - ఘనంగా ప్రారంభమైన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు



**నర్సీపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:** తెలుగు అనేది కేవలం మాట్లాడే భాష మాత్రమే కాదని, అది మన జీవన విధానం మరియు సంస్కృతి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉద్ఘాటించారు. గుంటూరు సమీపంలోని అమరావతి శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ వేదికగా ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జరుగుతున్న '3వ ప్రపంచ తెలుగు మహాసభల' ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నేటి తరం పిల్లలకు మన ఆచారాలు, సంప్రదాయాలు తెలియకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అమ్మలు చందమామను చూపిస్తూ పిల్లలకు గోరుముద్దలు తినిపించేవారని, కానీ నేడు సెల్ ఫోన్లను చూపిస్తూ అన్నం తినిపించే పరిస్థితి దాపురించిందన్నారు. అమ్మ పాడే లాలిపాటలో, చెప్పే కథల్లో, జరుపుకునే పండుగల్లో తెలుగు మాధుర్యం దాగి ఉందని గుర్తుచేశారు. పండుగల శోభ మళ్ళీ రావాలి:గ్రామాల్లో ఒకప్పుడు సంక్రాంతి, దసరా, ఉగాది, శ్రీరామనవమి వంటి పండుగలు వస్తే పండగ వాతావరణం ఉట్టిపడేదని, హరిదాసులు, గంగిరెద్దులతో సందడిగా ఉండేదని ఆయన గుర్తుచేసుకున్నారు. కానీ నేడు గ్రామాల్లో ఆ కళ కనుమరుగవుతోందన్నారు. మన పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని హితవు పలికారు. తెలుగు భాషను, సంస్కృతిని కాపాడుకుంటూ పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ తెలుగు జాతి గర్వకారణం:తెలుగు ఖ్యాతిని దేశవిదేశాలకు చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని స్పీకర్ కొనియాడారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ద్వారానే సామాన్యులైన ఎంతోమంది రాజకీయాల్లోకి రాగలిగారని, 25 ఏళ్ల వయసులో తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి నేడు సభాపతి స్థానంలో కూర్చునేలా చేసింది ఎన్టీఆరేనని భావోద్వేగంతో పేర్కొన్నారు. ప్రాథమిక విద్యాభ్యాసంలో మాతృభాష ఆవశ్యకతను నొక్కిచెప్పిన స్పీకర్.. ప్రభుత్వం తరఫున తెలుగు భాషాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ మహాసభల్లో మేధావులు చేసే తీర్మానాలను తనకు పంపాలని కోరారు. ఆ తీర్మానాలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, చర్చించి, ప్రభుత్వం ద్వారా అమలు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సత్యసాయి బాబా సన్నిధిలో, ఎన్టీఆర్ కళావేదికపై ఈ కార్యక్రమం జరగడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మాట ఇచ్చిన ప్రకారం మూడు రోజులూ తాను ఈ సభల్లోనే ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వాహకులు గజల్ శ్రీనివాస్, పలువురు న్యాయమూర్తులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కొణతాల

- ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆస్పత్రిగా సకల సౌకర్యాలు కల్పించడానికి కృషి





**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 3, మేజర్‌న్యూస్:** జిల్లా ఎన్టీఆర్ హాస్పిటల్ ను అభివృద్ధిలోకి తీసుకువచ్చి సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్న మాట నిలబెట్టుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. శుక్రవారం జిల్లా ఆస్పత్రిలో నవోప్రో లైఫ్ సెన్స్ కంపెనీ సుమారు కోటి రూపాయల సిఎస్ఆర్ నిధులతో లతో అప్‌గ్రేడ్ చేసిన మాడ్యులర్ మరియు లామినార్ ఆపరేషన్ థియేటర్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పాల్గొన్నారు. వీరితోపాటు అతిథులుగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ , ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ , మరియు నోవప్రో కంపెనీ యాజమాన్యం విచ్చేసి వీరందరి చేతుల మీదగా పేషంట్ అటెండర్స్ వెయిటింగ్ హాలు, పిపా స్కాన్, జనరల్ ఆపరేషన్ థియేటర్స్, ఆప్తమాలజీ థియేటర్, గైనిక్ థియేటర్, ఆర్థో థియేటర్ ప్రారంభించారు. ఈ థియేటర్లు మాడ్యులర్ , లామినార్ ఎయిర్‌ఫ్లో టెక్నాలజీ తో నిర్మించిన, సురక్షితమైన, అత్యంత శుభ్రమైన, అవసరానికి అనుగుణంగా మార్చుకోగల శస్త్రచికిత్స వాతావరణాన్ని అందిస్తూ, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని వైద్యులు తెలిపారు. ఆపరేటింగ్ రూమ్‌లలో సూక్ష్మక్రిములు, దుమ్ము చేరకుండా నిరోధిస్తాయి అన్నారు. అనంతరం హాస్పిటల్ అభివృద్ధికి సహకరించిన ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ని జిల్లా కలెక్టర్ ని, నోవా ప్రో కంపెనీ యాజమాన్యాన్ని గౌరవించి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మీటింగ్ లో పాల్గొని పలు హాస్పిటల్ అభివృద్ధి అంశాలపై సమీక్ష చేశారు. అనంతరం హాస్పిటల్ పరిసరాలు పరిశీలించి జోనల్ కమిషనర్ చక్రవర్తి కి, టిపిఓ కి తన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ హైమావతి, సూపింటెండెంట్ డాక్టర్ కృష్ణా రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ చక్రవర్తి గారు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్స్ ఆళ్ళ రామచంద్ర రావు, తాడి శాంతి కుమారి రామకృష్ణ, గొర్లె శేఖర్,డాక్టర్ డి డి నాయుడు నాయుడు, ఉల్లింగిల రమేష్ పాల్గొన్నారు.

# ఫార్మా పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

- రియాక్టర్ పేలి ఎగిసిపడిన అగ్ని మంటలు - తప్పిన ప్రాణాపాయం
- పరుగులు తీసిన కార్మికులు స్థానికులు
- ఐదు అగ్నిమాపక శకటాలతో అగ్నిమంటలు ఆర్పేందుకు తీవ్రయత్నం





**అచ్చుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం, రాంబిల్లి ప్రత్యేక ఆర్థిక మండలి లోని ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలి అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే కార్మికులు సమీపంలోని వారు పరుగులు తీశారు. ఆస్తి నష్టం తప్ప ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఎస్ వి ఎస్ ఫార్మా పరిశ్రమలో నుంచి ఒక్కసారిగా పేలుడు శబ్దం వచ్చి పరిశ్రమ ఆవరణ అంతా దట్టమైన నల్లని పొగతో కమ్మేయడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఈ పరిశ్రమలో 15 మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారని కార్మికుల ముందుగా పరిస్థితి గ్రహించడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని యాజమాన్యం అంటున్నారు. పరిశ్రమలో నుంచి రియాక్టర్ దాటికి పెద్ద ఎత్తున అగ్నిమంటలు వ్యాపిస్తుండడంతో మంటలను అదుపు చేసేందుకు ఐదు అగ్నిమాపక వాహనాల సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారు. గంటన్నర పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకున్నారు. ఫార్మా పరిశ్రమ కావడంతో పరిశ్రమ నుంచి భరించని విధంగా కెమికల్ దుర్వాసన వస్తుండడంతో స్థానికులకు ఇబ్బందులు తప్పలేదు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి డిఎస్పీ విష్ణు స్వరూప్ తో పాటు రెవెన్యూ ఉన్నతాధికారులు చేరుకుని ప్రమాద నివారణకు సత్వర చర్యలు తీసుకున్నారు. పరిశ్రమలో ప్రమాదం జరగడానికి గల కారణాలను పరిశీలన చేస్తున్నామని ప్రస్తుతానికి ఎటువంటి ప్రాణా నష్టం జరగలేదని పోలీసు అధికారులు తెలిపారు పరిశ్రమలో పూర్తిస్థాయి సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు మెగా చర్యలు తీసుకోవాలని స్థానిక సిఐటియు నాయకులు రాము సోము నాయుడు లు ప్రమాదం జరిగిన పరిశ్రమ వద్ద డిమాండ్ చేశారు. ప్రమాదంపై ఆరా: ఇది ఇలా ఉండగా ఎస్వీఎస్ ఫార్మా పరిశ్రమలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదం పై అధికారుల బృందం ఆరా తీస్తున్నారు. ప్రమాదం జరగడానికి కారణాలు ఆస్తి నష్టం ఎవరికైనా గాయాలు వంటి వివరాలపై పరిశీలన చేస్తున్నారు.

# మద్యం మత్తులో బీహారుకుచెందిన వ్యక్తిపై యువకుల దాడి

**అచ్యుతాపురం, జనవరి 3 మేజర్‌న్యూస్:** మద్యం మత్తులో యువకుల దాడిలో బిహార్ రాష్ట్రానికి చెందిన ఒకరు తీవ్రంగా గాయప డ్డాడు. అచ్యుతా పురంలో ఈ సం ఘటన జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎలమంచిలి మండలం పులపర్తికి చెందిన కూరపాటి దానియేల్పై అచ్యుతాపురానికి చెందిన కొందరు యువకులు మద్యం మత్తులో దాడి చేయడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో బిహార్కు చెందిన అఖిలేష్ కుమార్సింగ్ వారించడానికి ప్రయత్నించాడు. దీంతో ఆగ్రహానికి గురైన రాయితో దాడి చేయడంతో అఖిలేష్ కుమార్సింగ్ తలకు తీవ్రగాయమై రక్త స్రావమైంది. తీవ్రం గాయపడిన ఇతన్ని స్థానికులు 108 వాహనంలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఓ యువకుడిపై కొందరు మద్యం మత్తులో దాడి చేయడానికి రాగా అడ్డు కోవడానికి ప్రయత్నించానని, తనపై అన్యా యంగా దాడిచేసి (0) రిచారని బాధితులు పేర్కొన్నారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై సుధాకర్ రావు తెలిపారు.



# నేడే భోగాపురం గగన విహారానికి ముహూర్తం

- పెరగనున్న అంతర్జాతీయ పర్యటకుల రాక
- మన్యం వీరుని పేరుతో గగనవీధిలో భోగాపురం
- నేడు చరిత్రాత్మక ఘట్టం

**(క్రైం బ్యూరో, మేజర్ న్యూస్)**

జిల్లాలోని భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధిలో గేమ్-ఛేంజర్‌గా మారబోతోంది. ఉత్తరాంధ్ర వాసుల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ట్రైల్ రన్‌గా జనవరి 4న తొలి వాణిజ్య విమానం దిగనుంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈఎయిర్ ఇండియా విమానం ఉదయం 11 గంటలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర విమానయాన శాఖ అధికారులతో రానుంది. ఈ చివరి ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈ మే నెల నుండే ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్న ఇతర విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనుంది. ఉత్తరాంధ్ర వాసుల కలల ప్రాజెక్టుగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకుంటోంది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారుతుంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ తిరగబోతోంది. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట రూపుదిద్దుకుంటున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇప్పుడు శరవేగంగా వాస్తవ రూపం దాల్చుతోంది. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ఒక అదు ్తతం. భూసేకరణ, న్యాయపరమైన చిక్కులు దాటుకుని, మే 3, 2023న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు శంకుస్థాపన చేసి ఆరోజే 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో పనులు ఊహించని వేగంతో సాగుతూ అనుకున్న కన్నా ముందే సిద్ధం అయ్యింది. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రామ్ సుందర్రెడ్డి ప్రతి నెలా విజిట్ చేస్తూ, పనుల పురోగతి పై సమీక్షిస్తూ మౌలిక వసతుల కల్పన వేగంగా జరిగేలా చూసారు. తొలి ఏడాది 60 లక్షల మంది ప్రయాణీకులు ముఖ గుర్తింపు ద్వారా పేపర్ లెస్ ఎంట్రీ. 10 కంటే ఎక్కువ ఆధునిక ఏరోబ్రిడ్జిల ద్వారా నేరుగా విమాన ప్రవేశం. గంటకు 2,500 మంది ప్రయాణికులను నిర్వహించగల సామర్థ్యంతో సోలార్ పవర్ ల్, వర్షపు నీటి రీసైక్లింగ్ ద్వారాల లీడ్ గోల్డెన్ రేటింగ్ లక్ష్యంగా నిర్మాణం సాగుతోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా టెర్మినల్ నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో దీనిని 1.8 కోట్ల వరకు పెంచే అవకాశం ఉంది. డిసెంబర్ 2025 నాటికి 91.7 శాతం పైగా పనులు పూర్తయ్యాయి. జనవరి 4 న విమానాల ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2026 జూన్ లోనే మన్యం వీరుని పేరుతో గగన వీధిలో భోగాపురం గర్జించనుంది.

**ప్రతిష్టాత్మక లక్ష్యం..** కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఈ ప్రాజెక్టును తన ప్రతిష్టాత్మక లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలుత జూన్ 2026



లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, పనులు వేగవంతం చేసి జూన్ 2026లోనే ప్రారంభించాలని నిర?యించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు 4,592 కోట్లు తొలి దశలో ఖర్చు చేస్తున్నారు. భోగాపురం సమీపంలో 136 ఎకరాల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీని ఏర్పాటు చేస్తున్నారు. ఇది విమానయాన రంగంలో వేలాది మంది యువతకు శిక్షణ, ఉపాధిని అందిస్తుంది. విమానాశ్రయం నగరం నుండి 45 కి.మీ దూరంలో విశాఖనగరం ఉన్నప్పటికీ, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం మూడు ప్రధాన మార్గాలను సిద్ధం చేస్తోంది. 6-లేన్ నేషనల్ హైవేను ఎన్‌హెచ్ 16 నుండి నేరుగా ఎయిర్‌పోర్ట్‌కు అప్రోచ్ రోడ్లు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు. విశాఖ పోర్టు నుండి భీమిలి మీదుగా భోగాపురం వరకు సముద్ర తీరం వెంబడి అత్యంత అందమైన బీచ్ రోడ్డును బీచ్ కారిడార్ గా అభివ ృద్ధి చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఆర్థిక, పారిశ్రామిక విప్లవం భోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణాలకే పరిమితం కాదు. ఉత్తరాంధ్రలోని ఫార్మా, మెరైన్ మరియు టెక్స్‌టైల్ ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు భారీ కార్గో టెర్మినల్ సిద్ధమవుతోంది. విమానాల మరమ్మతుల కేంద్రం ఏర్పాటు..

**విమానాల మరమ్మతుల కేంద్రం ఇక్కడ ఏర్పాటు కానుంది.** దీనివల్ల అంతర్జాతీయ విమానాలు కూడా ఇక్కడికి వస్తాయి. ఐటి కంపెనీలు, ఫైవ్ స్టార్ హెూటళ్లు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల అనుసంధానం ఈ విమానాశ్రయానికి ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల నుండి అదు ్తతమైన రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు. విశాఖ నగరం నుండి ఎయిర్‌పోర్ట్ వరకు 76 కిలోమీటర్ల ప్రత్యేక కారిడార్, ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ ద్వారా 45-55 నిమిషాల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి-16 నుండి ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా నేరుగా విమానాశ్రయంలోకి వెళ్లేలా ఫ్లైఓవర్ డిజైన్ చేయించారు.

**సముద్ర తీరం వెంబడి 6-లేన్ల సుందరమైన రహదారి..** విశాఖ నుండి భీమిలి మీదుగా సముద్ర తీరం వెంబడి 6-లేన్ల సుందరమైన రహదారి నిర్మిస్తున్నారు. సుమారు 48 కిలోమీటర్ల బీచ్ ప్రయాణం పర్యాటకులను కూడా ఆహ్లాదపరచనుంది. విజయనగరం నుంచి 25 కిలోమీటర్ల దూరం, 4-లేన్ల విస్తరణ ద్వారా 30 నిమిషాల్లో చేరుకునేలా, అదేవిధంగా శ్రీకాకుళం, పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతాల నుండి నేరుగా ఎన్‌హెచ్-16 కనెక్టివిటీ ఉంది. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి బొబ్బిలి మీదుగా ఎన్‌హెచ్-26 ద్వారా మన్యం ప్రాంతానికి లబ్ధి కలుగుతుంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రజలు గతంలో విమానం ఎక్కాలంటే 3 నుండి 4 గంటల ముందు బయలుదేరాల్సి వచ్చేది. భోగాపురం అందుబాటులోకి వస్తే ఆ సమయం సగానికి పైగా తగ్గుతుంది. రియల్ ఎస్టేట్ నుంచి ఐటి, ఎగుమతుల వరకు, ఉత్తరాంధ్రలోని ఫార్మా, మెరైన్ మరియు మన్యం కాఫీ ఉత్పత్తుల ఎగుమతి కోసం కోల్డ్ స్టోరేజ్ వసతితో కూడిన భారీ కార్గో హబ్ ఏర్పాటు చేస్తున్నారు. 136 ఎకరాల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా వేలాది మంది యువతకు శిక్షణ, ఉపాధి కల్పించనున్నారు. ఈమేరకు ఇటీవల మాన్సాస్‌తో ఒప్పందం కూడా జరిగింది.

**మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు..** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ద్వారా తెలుగు జాతి గౌరవాన్ని చాటిచెప్పారు. విమానాశ్రయ టెర్మినల్ లోపల తెలుగు సంస్క ృతి ఉట్టిపడేలా అలంకరణలు మరియు అల్లూరి భారీ విగ్రహం పర్యాటకులను మంత్రముగ్ధులను చేయనున్నాయి. గిరిజన ఉత్పత్తుల ఎగుమతి విషయంలో పార్వతీపురం మన్యం ప్రాంతంలోని గిరిజన ఉత్పత్తులు, కాఫీ మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఇక్కడి కార్గో సదుపాయం ఎంతో తోడ్పడుతుంది. పర్యాటక అబ్బివృద్ధి: విమానాశ్రయం అందుబాటులోకి వస్తే టెంపుల్ టూరిజం , బీచ్ టూరిజం , ఎకో టూరిజం అబివ ృద్ధి చెందుతాయి. 5 స్టార్ హెూటళ్ళు, రిజార్ట్ లు కొత్తగా రానున్నాయి. రామనారాయణం వద్ద బోటు షికారు, చింతపల్లి బీచ్ టూరిజం, తాటిపూడి ఎకో టూరిజం, రామతీర్థాలు వద్ద సుందరీకరణ తదితర అబివ ృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పార్వతీపురం చుట్టుపక్కల ఉన్న ప్రక ృతి సిద్ధమైన పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది. మరిన్ని నగరాలతో అనుసంధానం. ఈ విమానాశ్రయం వలన దుబాయ్, అబుదాబి వంటి గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున ఈ రూట్లకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. సింగపూర్, మలేషియా తదితర ఆగ్నేయాసియా దేశాలకు వ్యాపార, పర్యాటక సంబంధాలు మెరుగుపడతాయి. రన్‌వే పొడవు ఎక్కువగా ఉండటం వల్ల, భవిష్యత్తులో యూరోప్ , అమెరికా దేశాలకు కూడా కనెక్టింగ్ విమానాలు లేదా నేరుగా విమానాలు నడిపేందుకు వీలవుతుంది. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై నగరాలకు విమానాల సంఖ్య మరియు ఫ్రీక్వెన్సీ పెరుగుతుంది. కొత్తగా అహ్మదాబాద్, పుణె, కోల్‌కతా వంటి నగరాలకు మరిన్ని డైరెక్ట్ ఫ్లైట్స్ అందుబాటులోకి వస్తాయి.

**ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలమందికి ఉపాధి..** ఉత్తరాంధ్రకు ఉపాధి అవకాశాలు ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలమందికి ఉపాధి లభించనుంది. ఎయిర్‌పోర్ట్ నిర్వహణ, గ్రౌండ్ స్టాఫ్, సెక్యూరిటీ, టికెటింగ్ , కార్గో హ్యాండ్లింగ్‌లో సుమారు 5,000 నుండి 10,000 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. క్యాబ్ సర్వీసులు, హెూటల్ పరిశ్రమ, టూరిజం గైడ్‌లు, మెయింటెనెన్స్ సర్వీసుల ద్వారా మరో 20,000 మందికి పైగా ఉపాధి లభిస్తుంది.

యువతకు నూతన అధ్యాయం. ఎ ం ు ు ర్ పో ర్ట్ కనెక్టివిటీ బాగుంటే కొత్త ఐటి కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంది. ఇది స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను తెచ్చిపెడుతుంది.

**అంతర్జాతీయ పర్యాటకుల రాక..** భోగాపురం అందుబాటులోకి వస్తే రుషికొండ, భీమిలి బీచ్‌లు, అరకు వంటి పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది. దీనివల్ల స్థానిక హస్తకళలు, వ్యాపారాలకు మంచి గిరాకీ లభిస్తుంది. భోగాపురం అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌లా పనిచేయనుంది. అంతేగాక ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ కళను ఆపాదించనుంది. అల్లూరి కీర్తి ఆకాశవీధుల్లో పయనించనుంది. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న భోగాపురం విమానాశ్రయం ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ప్రపంచ ప్రసిద్ధ జిఎంఆర్ గ్రూప్ ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తోంది. దీనికి పౌర పనుల కాంట్రాక్టును ఎల్ అండ్ టి సంస్థ చేపట్టింది. వీరు 40 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు చేపడతారు. సుమారు 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేను ఇక్కడ నిర్మిస్తున్నారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలోనే అతిపెద్ద విమానాలైన ఎయిర్ బస్ ఎ380, బోయింగ్ 47-8 వంటి భారీ విమానాలు వైడ్-బాడీ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవగలవు.



# ఎముకలు ధృడంగా ఉండేందుకు వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలి

**– లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణిల**

**విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు పోషక విలువలతో కూడిన ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యమైన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణితెలిపారు. శనివారం అగనంపూడి లోని ఎస్.ఎస్. కెనడీ స్కూల్ లోలీ హెల్త్ డోమైన్, లీ ఫార్మా లిమిటెడ్ అద్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య విషయంలో ప్రజలు శ్రద్ధతీసుకోవాలని, ప్రతి ఒక్కరు పోషక నిపుణుల సలహాలతో ఆహారం తీసుకుంటే శరీరంతో పాటు ఎముకలు ఎంతో ధృడంగా ఉంటాయన్నారు. ఈ మేరకులీ హెల్త్ డొమైన్ మరియు లీ ఫార్మా లిమిటెడ్ పలు జిల్లాలోని ఉచిత వైద్య శిబిరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో సమగ్ర ఆరోగ్య పరీక్షలు మరియు సంప్రదింపులు అందించబడ్డాయన్నారు. ప్రధానంగాఆంత్రోపోమెట్రిక్ కొలతలు ,ఎత్తు, బరువు మొదలైనవి.హ్యాండ్‌గ్రిప్ స్ట్రెంత్ టెస్టింగ్ చేతి పట్టు బలాన్ని



పరీక్షించడం.,బాడీ కంపోజిషన్ అనాలిసిస్ శరీర నిర్మాణ విశ్లేషణ,బోన్ మినరల్ డెన్సిటీ టెస్టింగ్, ఎముకల ఖనిజ సాంద్రత పరీక్ష నిర్వహించారు.

## జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి




**ఆమదాలవలస, జనవరి 3, మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేపడుతానని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ రామమోహనరావు అన్నారు. ఆమదాలవలస నూతనంగా ఎన్నికైన ప్రింట్ మీడియా కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి రామ్మోహనరావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు వార్తల సేకరణలో నిత్య కార్మికులని అన్నారు. పనికి తగ్గ వేతనము లేక వెల వెల పోతున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవలసిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు. శ్రమ తెలియని కార్మికుల్ల పనిచేస్తూ సాగుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం పాత్రికేయులు సమస్యలు తీసుకువెళ్లి అర్హులైన అందరికీ ఇంటి స్థలాలు, ఇల్లు నిర్మాణం చేపట్టడందుకు కృషి చేస్తామని రామమోహనరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గురుగుబెల్లి రమణారావు, ఉపాధ్యక్షుడు తాంద్ర అప్పలనాయుడు, కార్యదర్శి అన్నెపు మోహనరావు, ట్రెజరర్ లక్కోజి దుర్గారావు, కోశాధికారి పేడాడ వాసుదేవరావు, గౌరవ అధ్యక్షుడు జి. ప్రసాదరావు,సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాసరావు, గంగవరపు చంటి శర్మ, బొడ్డేపల్లి అప్పలనాయుడు, కూన వెంకటరమణ, అన్నెపు రమేష్, పైడిశెట్టి శంకర్, జి. చిరంజీవి, డి. శ్రీనివాసరావు, పి.రాము తదితరులు ఉన్నారు.

## నేల ఆరోగ్యమే మనిషి ఆరోగ్యం...



నరసన్నపేట జనవరి 3 మేజర్ న్యూస్ :నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో శనివారం మూడవిశ్వాసాలు వాటి వల్ల కలిగే అనర్థాలపై గొట్టిపల్లిలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఐసిడిఎస్ వారి సహకారంతో ఆహారము మన ఆరోగ్యం అనే అంశంపై పోషకాలు పోకుండా ఆహారాన్ని తయారు చేసే విధానంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నేల కాలుష్యం కాకూడదని, సేంద్రియ ఎరువులతో నేల ఆరోగ్యాన్ని పెంచితే మానవుడు ఆరోగ్యవంతంగా ఉంటాడని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత అన్నారు.ఎన్ఎస్ఎస్ క్యాంపు గ్రామాలలో ఆమె శనివారం పర్యటించి విద్యార్థులు అందిస్తున్న సేవలుపై గ్రామస్తుల నుండి స్పందనలు సేకరించారు. శిబిరం నిర్వహణ సమయంలో విద్యార్థులు కనిపిస్తున్న ఆహారము, క్యాంపు నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ పీవోలు ఢిల్లీ శ్వరరావు నాగరాజు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే

**– మహిళా అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలేఎమ్మెల్యే ఎన్ఈఆర్**



**రణస్థలం, జనవరి 2, మేజర్‌న్యూస్:** రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం లో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూసావిత్రి భాయ్ పూలె భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు, సామాజిక సంస్కర్త గా మరియు కవయిత్రి గా ఆమె తన భర్త జ్యోతిబా పూలేతో కలిసి భారతదేశంలోని మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారని అన్నారు. మహిళలు మరియు అణగారిన వర్గాల విద్యకు ఆమె చేసిన కృషికి గుర్తుగా ఆమె జయంతిని దేశం లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా కూడా జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.తదుపరి హైస్కూల్ క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేసారు.ఈ కార్యక్రమం లో రణస్థలం విద్యా శాఖ అధికారి, జె ఆర్ పురం హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు,మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గీతాంజలి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..



రసన్నపేట జనవరి 3 మేజర్ న్యూస్ : నరసన్నపేట గీతాంజలి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరము మహిళా జాతి అభ్యున్నతికి, మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలను ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాల వ్యవస్థాపకులు ఆర్. శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు కె.వి. శివ ప్రసాద రావు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కోటి బాబు, మేనేజ్మెంట్ సభ్యులు మల్లికార్జున శాస్త్రి మహిళా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటుగా ఆనాటి కాలంలో మహిళ అభ్యున్నతి కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే స్మరించుకుంటూ నేటి తరానికి కావలసిన, సమాజంలో నిర్వహించవలసిన బాధ్యతలను వారి నిర్వర్తించే కార్యక్రమాలను వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హర్యానా జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఏపీ జట్టుకు అభినందనలు

**- పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**



**నర్సీపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:** ఈ నెల 6వ తేదీ నుంచి హర్యానాలో జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ జట్టుకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ శనివారం అభినందనలు తెలిపారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికైన 36 మంది క్రీడాకారులు ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని, వారంతా ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొంటున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అనంతరం రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా సమానమైన దృష్టి పెట్టాలని సూచించారు.క్రీడలు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, ఉజ్వలమైన భవిష్యత్తుకు దారి చూపుతాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు క్రీడల ద్వారా పెంపొందుతాయని చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా పెట్టుకుని కష్టపడి ముందుకు సాగితే తప్పకుండా విజయాలు సాధిస్తారని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, నాతవరం మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, నాయకులు నాతవరం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు శేఖర్ కొండబాబు, శెట్టిలోవ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రగ్బ పోటీలకు శ్రీ భవాని స్కూల్ బాలిక ఎంపిక




**అచ్యుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు శ్రీభవాని విద్యానికేతన్ లో ఎనిమిదోవ తరగతి విద్యార్థిని ఎ. అర్చన ఎంపికైందని రగ్బీ అసోసియేషన్ సభ్యులు వెంకటరమణ తెలిపారు. ఈ సందఠరేగా కరస్పాండెంట్ సంతోష్ ప్రిన్సిపల్ రాంకుమార్, డైరెక్టర్ శ్రీలత శుక్రవారం బాలికను అభినందించారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆకస్మిక తనిఖీ



**అచ్యుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎం హైమావతి ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను, మందులు, వ్యాధి నిరోధక టీకాల వివరాలను వైద్యాధికారి డాక్టర్ రవిబాబును అడిగి తెలుసుకున్నారు. అన్ని మాతృ శిశు సంరక్షణ సేవల లక్ష్యాలను శతశాత పూర్తిచేయానని, అభ ఐడిలు అందరికీ పూర్తి చేయాలని, సంక్రమణ అసంక్రమణ వ్యాధుల సర్వే పక్కాగా చేయాలని ఆదేశించారు. అనంతరం పెదపాడులో జరిగే సంచార చికిత్స కార్యక్రమాన్ని పరిశీలించారు ఏం ఏం కార్యక్రమంలో వైద్యాధికారిణి షకీన, ఏఎస్ఓ వీరునాయుడు, లక్ష్మీనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్, ఆరోగ్య బోధకులు రామలక్ష్మి, వైద్య సిబ్బంది శిరీష, ఇందిర, లక్ష్మీ, నాగలక్ష్మి, గుణ లక్ష్మి పాల్గొన్నారు.

# దుప్పితూరులో రేబిస్తో బాలుడి మృతి



**అచ్యుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని దుప్పితూరులో రేబిస్ బారినపడి బాలుడు మృతిచెందాడు. ఒడిశాకు చెందిన గుడియా రామకృష, రుక్మి ణి బతుకు దంపతులు తెరువుకోసం సుమారు రెండు దశాబ్దాల క్రితం దుప్పి తూరు వచ్చారు. వీరి కుమారుడు నంద (14) దుప్పి తూరు ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి చదువు తున్నాడు. పది రోజుల క్రితం ఇతడిని వీధి కుక్క కరి చింది. తల్లిదండ్రులు నాటువైద్యం చేయించి వదిలేశారు. నందను కరిచింది పిచ్చికుక్క కావడం సరైన వైద్యం చేయించకపోవడంతో హైడ్రోఫోబియా (రేబిస్) కు గురయ్యాడు. కానీ తల్లిదండ్రులు గుర్తించ లేక పోయారు. మానసికంగా బాధపడుతున్నాడని భావిం చారు. అయితే పరిస్థితి మరింత తీవ్రం కావడంతో రెండు రోజుల క్రితం విశాఖ కేజీహెచ్ కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.

# వెదురువాడలో భూముల రీ-సర్వే ప్రారంభం



**అచ్యుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని వెదురువాడ గ్రామలో భూముల రీసర్వే ప్రక్రియ ప్రారంభించారు. సర్పంచ్ కొయ్య శ్రీనివాసరావు చేతుల మీదుగా భూరీసర్వే శనివారం ప్రారంభించారు. ఈ సం దఠరేగా అయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు భవిష్యత్లో ఇబ్బందులు పడకూ డదన్న ఉద్దేశంతో ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తున్నదన్నారు. రైతులు సహకరించాలని, వారి భూములు, పొలాలవివరాలును సక్రమంగా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ రాజేష్, సిరా శ్రీను, కొయ్య మహాలక్ష్మి నాయుడు,కే బాపూజీ, కారుకొండ శ్రీను, రీసర్వే ప్రక్రియ పూర్తి చే సేందుకు వీఆర్వోలు, సర్వేయర్లు, వీఆర్ఎలు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ చిల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం

## : మాజీ పార్లమెంటు సభ్యులు చలపతిరావు




**అచ్చుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు అధ్యక్షతన ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలికలు బోండా జగన్నాథం రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేష డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో న్యాయం జరుగుతుందని, సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బూత్ స్థాయి మరియు యూనిట్ స్థాయి కార్యకర్తలను గుర్తించి వారికి సముచితమైన స్థానం తెలుగుదేశం పార్టీ కల్పిస్తుందని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం మరియు కార్యకర్తలు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నారని, ఉత్తమ కార్యకర్తలను గుర్తించి వారికి అవార్డులను ప్రకటించడం ఎంతో గర్వకారణం అని, కష్టపడిన వారిని గుర్తించడంలో దేశంలోనే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అందుకు నిదర్శనం ఈ అవార్డులను ప్రకటిండంమని, రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల్లో ఎన్నికల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కలిసిమెలిసి పని చేయాలని, కూటమి ప్రభుత్వంలో గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ , మన యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మరియు సూపర్ 6 పథకాలను ప్రతి ఒక్కరికి వివరించి, స్థానిక సంస్థల్లో ఎన్నికలలో జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లి శివ నారాయణమూర్తి, మండల అధ్యక్షులు లాలం భరత్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పీలా తులసీరామ్, పెంటకోట విజయ్, గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి కడియం అనురాధ, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఆడారి జానకి,జిల్లా ఉపాధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సిగిరెడ్డి ప్రసాద్, జిల్లా కార్యదర్శి రేబాక మాలతి, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, సీనియర్ నాయకులు మెరుగు బాపు నాయుడు, జిల్లా టీ ఎన్ టీ యు సి కార్యదర్శి పొన్నమల కొండబాబు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు,పల్లి వెంకటరావు, ప్రధాన కార్యదర్శిలు కాండ్రేగుల అప్పారావు, కరెడ్ల ఈశ్వరరావు,అప్పికొండ విజయ్, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం రాంబిల్లి మండలాల్లో విస్తృత స్థాయిలో వీఎమ్ఆర్డిఏ చైర్మన్ పర్యటన



**అచ్చుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా.. ఎలమంచిలి నియోజకవర్గంలో. అచ్యుతాపురం మండలంలో రాంబిల్లి మండలంలోక్షేత్ర స్థాయి పర్యటనలో వి ఏం ఆర్ డి ఏ చైర్మన్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఈరోజు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా వి ఏం ఆర్ డి ఏ చైర్మన్ ఏం వి ప్రణవ్ గోపాల్ మరియు మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ ఐ ఏ ఎస్, ఇరువురు ఎలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ కుమార్తో కలిసి నియోజక వర్గం రాంబిల్లి మండలం లోని హరిపురం, పంచదార్ల మరియు మునగపాక మండలంలోని చెర్లోపాలెం గ్రామాల్లో అభివృద్ధికి అవకాశం ఉన్న భూములను పరిశీలించారు. తదుపరి అసంపూర్తిగా మిగిలి ఉన్న చౌడువాడ ఏం ఐ జి లేఔట్ నందు పనులను పరిశీలించి సత్వరమే అన్నివిధాలుగా పూర్తి చేసి లేఅవుట్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఛైర్మన్ ఏం వి ప్రణవ్ గోపాల్ మరియు కమిషనర్ ఎన్ తేజ్ భరత్, ఐ ఏ ఎస్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ఎస్టేట్ అధికారి దయానిధి, ప్రధాన ప్రణాళికాధికారిణి శ్రీమతి శిల్పా, కార్యనిర్వహక ఇంజనీర్ రాంబాబు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్రతో భూమి పాస్ పుస్తకాలు పంపిణీ



**మునగపాక, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో శనివారం రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అతిధులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, చేతుల మీదగా రైతులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై,సర్వే రాళ్లపై, తన బొమ్మతో ముద్రించి పంపిణీ చేశారని దీనిని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి, వైకాపాను ఓడించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని అన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి సత్యనారాయణ, రీసర్వ డిటీ భరత్, వీఆర్వోలు సురేష్, జై కృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరుశురాం, గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు దాడి శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకం

– మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి



**సారవకోట, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కివలస గ్రామం రైతులకు ప్రభుత్వ రాజ్యముద్రతో ఉన్న నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. అక్కివలస గ్రామ రైతులకు రీ సర్వే అనంతరం పాసుబుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను అధికారులు దృష్టికి తెచ్చారు. సభను ఉద్దేశించి కత్తిరి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రెవిన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ప్రజల నుంచి అందుతున్న అర్జీలలో 85 శాతం వరకు భూ సమస్యలపైనే వస్తున్నాయని అన్నారు. గత పాలకులు భూరీసర్వే పేరుతో రికార్డును తారుమారు చేశారని, ఒకరి భూమి వేరొకరి పేరు పైన మార్చారని అన్నారు. భూ సర్వే చేసిన కొలతలకు వాడిన గ్రానైట్ రాళ్ళు పైన, జారీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాల పైన తమ ఫోటోలను ముద్రించుకోవడమే కాకుండా అవినీతికి పాల్పడ్డారని మంత్రి ధ్వజమెత్తారు. ఇలాంటి సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సంవత్సర కాలంలో భూ సమస్యలు లేకుండా చేయాలని ఆదేశించారని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల రెండు నుంచి తొమ్మిదవ తేదీ వరకు వారం రోజులపాటు గ్రామసభలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ విధానం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. కొత్తగా అందిస్తున్న పాస్ పుస్తకాలలో క్యూఆర్ కోడ్ ఉండడంతో రైతుల భూమికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొనే వీలుంటుంది తెలిపారు. అలాగే విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకువచ్చారని దీని ద్వారా అవినీతి కి తావు లేకుండా ప్రజలకు ఇళ్ల వద్దనే ప్రభుత్వ సేవలు అందుతాయని చెప్పారు.గతంలో జరిగిన రీ సర్వేలోని తప్పులు సవరించడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం చివరి నాటికి అందరి రైతుల భూములు రిసర్వే పూర్తి చేయడానికి "రెవిన్యూ నామ" సంవత్సరంగా కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలం తహసీల్దార్ విజయలక్ష్మి మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సత్యవరంలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

**నరసన్నపేట, జనవరి 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేటఎల్ వి ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం కార్యక్రమం సత్యవరం గ్రామంలో శనివారం ఎంపీపీ అరంగి



మురళీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ ఆరంగి మురళి మాట్లాడుతూ సమాజంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు చేయడం ద్వారా మానసిక వికాసాన్ని పెంపొందించడం, సామాజిక స్థితిగతులపై అవగాహన పెరిగి, సామాజిక చైతన్యం కలుగుతుందని, విద్యార్థి దశ నుండి సేవా దృక్పథం అలబడుతుందని అన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వకుళ రత్నమాల, ప్రిన్సిపాల్ ఎం. ప్రసాదరావు , కళాశాల డైరెక్టర్ జగన్నాథ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి మోహన్ రావు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**దుంబ్రిగుడ, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక యూటీఎఫ్ మండల అధ్యక్షుడు యస్ బాలకృష్ణ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి -2 జి గేన్ను మాట్లాడుతూ సావిత్రిబాయి స్త్రీల యొక్క అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు. యూటీఎఫ్ అల్లూరి జిల్లా అధ్యక్షుడు కె రఘునాధ్, జిల్లా కార్యదర్శి యస్ కన్నయ్య మాట్లాడుతూ స్త్రీలు ఈనాడు ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే సావిత్రిబాయి పూలే చేసిన కృషి చేశారని చెప్పారు.మహిళలు ఈరోజు స్వేచ్ఛగా అనుభవిస్తున్న హక్కులు ఉన్నాయంటే ఆనాడు ఎంతో పోరాటం చేసి సాధించినవని చెప్పారు.ఈ జయంతి వేడుకల్లో మండల ప్రధాన కార్యదర్శి కె రాజారావు, ట్రెజరర్ జి దుక్కు, కార్యదర్శి కె సీతన్న, యూటీఎఫ్ సభ్యులు జె కొండలరావు,పరిడి హెచ్ ఎం వసంత,ఇతర పాఠశాలల ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యే లక్ష్యం

– ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జనవరి 3, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శనివారం శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ సమగ్ర శిక్ష ద్వారా నెలకొల్పిన డిజిటల్ లైబ్రరీ రూమ్ను ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. విద్యార్థులలో సాంకేతిక విద్యను అందించేందుకు డిజిటల్ లైబ్రరీ ఉపయుక్తంగా ఉంటుందని ,కేంద్ర ప్రభుత్వం సహకారంతో, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో సాంకేతిక విద్యను అందిపుచ్చుకునే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సింగుపురం పంచాయతీ సర్పంచ్ ఆదిత్య నాయుడు, ఎంపీటీసీ పండుగ సత్యం, సమగ్ర శిక్ష ఏపిసి పి వేణుగోపాలరావు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్రతో రైతు ఆనందం..



**నరసన్నపేట, జనవరి 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం నారాయణవలస గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యవరం నీటి సంఘం అధ్యక్షులు శిమ్మ లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులకు సర్వహక్కులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రాజముద్ర తో పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీ మేరకు భూములను రీ సర్వే చేయించి రాజముద్రతో భూ హక్కు పుస్తకాలు అందిస్తున్నారని, ఇందుకు అహర్నిశలు శ్రమించిన రెవెన్యూ యంత్రాంగం అందరు రైతులకు అందించేందుకు కృషి చేసిందన్నారు. గత ప్రభుత్వం వ్యక్తిగత ప్రయోజనాలు ప్రేరణతో అనాలోచిత నిర్ణయాల వల్ల పట్టాదార్ పాస్ పుస్తకాలపై కూడా ఆనాటి ముఖ్యమంత్రి బొమ్మను చిత్రీకరించుకున్నారని, దీనివల్ల రైతులు మానసిక క్షోభ అనుభవించారని లక్ష్మణరావు అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతులకు ఆనందాన్ని కలిగించిందని రైతులందరూ కూటమి ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తికి రుణపడి ఉంటారని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సత్యనారాయణ రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఢిల్లేశ్వరరావు అంతిమ యాత్ర లో సిరిపురం



**కొత్తూరు, జనవరి 03, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండల బిజెపి అధ్యక్షులు రెల్ల ఢిల్లేశ్వరరావు అంతిమ యాత్రలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వర రావు పాల్గొన్నారు. ఢిల్లేశ్వరరావు శనివారం గుండెపోటు తో మృతి చెందారు. మరణ వార్త తెలిసిన వెంటనే తెజేశ్వరరావు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబస్థులను పరామర్శించారు. పార్థివ దేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పార్థివ దేహం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజులకే గుండెపోటు తో మృతి చెందడం చాలా బాధాకరమణి సిరిపురం విచారం వ్యక్తం చేశారు.

# ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు

– సామాజిక ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రవికుమార్



**ఆమదాలవలస, జనవరి 3, మేజర్‌న్యూస్:** ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలను అందజేసేందుకు ఆమదాలవలస పట్టణంలో సామాజిక ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో వంశధార క్యాంప్ కాలనీలో రూ. 5.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సామాజిక ఆసుపత్రి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యమే పరిరక్షణగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తుందని తెలిపారు. పట్టణంలో ఆసుపత్రిని నిర్మించడం వలన ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందుతాయి అన్నారు. ఆసుపత్రి నిర్మాణం సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు ప్రభుత్వం ఇటీవల నియోజకవర్గానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన రావు, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్ పర్సన్ కూన వెంకటరాజ్యలక్ష్మి, టిడిపి పట్టణ అధ్యక్షుడు సంపదరావు మురళి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ పీవీ సూర్యనారాయణ, టిడిపి నాయకులు ససపల చల్లం నాయుడు, కూన ఆంజనేయులు, ఎండ అప్పలనాయుడు, హనుమంతు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో జరిగే మహాసభకు కార్మికుల తరలి రావాలి




**అచ్చుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** సిఐటియు ఆల్ ఇండియా మహాసభల ముగింపు సందర్భంగా రేపు ఉమెన్స్ కాలేజీ అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీ టౌన్ కొత్త రోడ్ వద్ద మున్సిపల్ స్టేడియంలో జరిగే కార్మికుల బహిరంగ సభను జయప్రదం చేయాలని అచ్చుతాపురం మండలం మోసయ్యపేట గ్రామం లో ఇంటింటా మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) కన్వీనర్ ఆర్ లక్ష్మి , కదారి కాసులమ్మ, ఉష, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిక్కాలను శాలువాతో సన్మానించిన నక్కపల్లి వైసిపి నాయకులు



**పాయకరావుపేట, జనవరి 3, మేజర్‌న్యూస్:** వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామరావును నక్కపల్లి వైసిపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొల్లెం చలపతి రావు,వైసీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి సూరకాసుల గోవింద్, నల్లాల రామకృష్ణ, ఈశ్వరరావు, బాబురావు, కురందాసు నాని, పొడగట్ల గోపి, బొల్లెం విష్ణు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపక పోస్టులు గెస్ట్ ఫ్యాకల్టీ తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ

**- డీఈఓ అప్పారావు నాయుడు**



**అనకాపల్లి, జనవరి 3, మేజర్‌న్యూస్:** పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వారి ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను గెస్ట్ ఫ్యాకల్టీ తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నామని జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ మందాల, చీడికాడ (మం) పీజీటీ (సివిక్స్ -1), ఏపీ మోడల్ స్కూల్ మరుపాక రావికమతం (మం) పీజీటీ (సివిక్స్ -1, ఎకనామిక్స్ -1) ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టును గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతిపదికన తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయబడునని, ఇందుకు గాను దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పి.జి, బిఈడి లేదా బిఈడి స్పెషల్ ఎడ్యుకేషన్లో ఉత్తీర్ణులై ఉండవలెనన్నారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 6వ తేదీన సంబందిత ఏపీ మోడల్ స్కూల్ నందు లేదా దీనిపై మరింత సమాచారము నిమిత్తం ప్రిన్సిపాల్ మందాల, చీడికాడ (మం) వారి ఫోన్ నెంబరు :7386492812, ఏపీ మోడల్ స్కూల్ మరుపాక రావికమతం (మం) వారి ఫోన్ నెంబరు :8498874636 కు సంప్రదించవలసినదిగా కోరడమైనదన్నారు. సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

# జిల్లాలో ఘనంగా అభ్యుదయం సైకిల్ ర్యాలీ

**- డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా 52 రోజుల సుదీర్ఘ ప్రయాణం - పోలీసులు, ప్రజల సమష్టి కృషితో ఒక చారిత్రాత్మక విజయంగా అభ్యుదయం సైకిల్ ర్యాలీ : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, జనవరి 03, మేజర్‌న్యూస్:** జిల్లాలోని పోలీసులు, ప్రజల సమష్టి కృషితో 'అభ్యుదయం' సైకిల్ ర్యాలీ ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచిందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టి, యువతలో చైతన్యం నింపడమే లక్ష్యంగా విశాఖపట్నం రేంజ్ ఐజీపీ గోపీనాథ్ జట్టి ఆలోచనలతో, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో చేపట్టిన ప్రతిష్ఠాత్మక 'అభ్యుదయం' సైకిల్ ర్యాలీ శనివారం అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 3 కి.మీ. వాకథాన్ ముగింపు వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని మూడు సబ్ డివిజన్లలో శనివారం ఉదయం 3 కిలోమీటర్ల వాకథాన్/రన్ నిర్వహించారు: అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, సీఐ/ఎస్.హెచ్.ఓ ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం నుండి పెరుగు బజార్ వరకు వాకథాన్ నిర్వహించి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.నర్సీపట్నం సబ్ డివిజన్... డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐ/ఎస్.హెచ్.ఓ ల ఆధ్వర్యంలో జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ డి.భరణ జండా ఊపి వాకథాన్ ప్రారంభించారు. అభిద్ సెంటర్ నుండి బొడ్డేపల్లి వరకు భారీ ప్రదర్శన నిర్వహించి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. పరవాడ సబ్ డివిజన్... డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ట్రైనీ డీఎస్పీ కృష్ణ చైతన్య, సీఐ/ఎస్.హెచ్.ఓ ల ఆధ్వర్యంలో అచ్యుతాపురం పార్క్ రోడ్, నాగవరం జంక్షన్ పరిసరాల్లో రన్ నిర్వహించి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.గత ఏడాది నవంబర్ 12న పాయకరావుపేటలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రారంభమైన ఈ యాత్ర, దాదాపు 52 రోజుల పాటు ఐదు జిల్లాల్లో (అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం) సాగి సుమారు 1,000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. అనకాపల్లి జిల్లాలో 179 కిలోమీటర్ల మేర ప్రయాణించి 95 గ్రామాలు, వందలాది పాఠశాలలు, కళాశాలలను సందర్శించింది. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా సుమారు 44,000 మంది పాల్గొన్నారు. ఇందులో 18,000 మంది విద్యార్థులు, 26,000 మంది సాధారణ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఉండటం విశేషం. సుమారు 42,000 పోస్టర్లు, కరపత్రాల ద్వారా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ మహత్తర కార్యక్రామానికి స్థానిక ఎమ్మెల్యేలు కె.ఎస్.ఎన్.రాజు (చోడవరం), కొణతాల రామకృష్ణ (అనకాపల్లి), సుందరపు విజయ్ కుమార్ (యలమంచిలి), ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పూర్తి సహకారాన్ని అందించారు.కేవలం ర్యాలీకే పరిమితం కాకుండా, విద్యార్థుల కోసం "గంజాయి, ఇతర డ్రగ్స్ ప్రభావం - నివారణలో యువత పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. 16 ప్రధాన కేంద్రాల్లో నిర్వహించిన బహిరంగ సభల ద్వారా ఎన్.డి.పి.ఎస్ చట్టంపై అవగాహన కల్పించారు."డ్రగ్స్ కు వద్దు - జీవితానికి ముద్దు" అనే నినాదంతో సాగిన ఈ అభ్యుదయం సైకిల్ ర్యాలీ, అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం, ప్రజల సమష్టి కృషితో ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచింది.

# భూ సమస్యల పరిష్కారానికి అధికారుల సమీక్ష



**దేవరాపల్లి, జనవరి 3, మేజర్‌న్యూస్:** ప్రతీ చిన్న విషయానికి తగాదాలు పడి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుని కక్షలు పెంచుకోవద్దని జిల్లా డివిజనల్ డెవలెప్మెంటు అధికారిణి మంజుల వాణి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన ఎంఎల్సీసీ (మండల స్థాయి సమన్వయ కమిటీ) కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రైవాడ రిజర్వాయిరు నిర్మాణ సమయంలో భూమి కోల్పోయిన తనకు ఇచ్చిన ఇంటి స్థలాన్ని వేరొక ఆక్రమించుకున్నారని, తన స్థలం తనకు ఇప్పించాలంటూ కతరాజు దేముడు చేసిన ఫిర్యాదుపై ఆమె విచారణ చేశారు. ఇరు వర్గాల వారిని పిలిపించి ఫిర్యాదు దారుడి ఇంటి స్థల సమస్యని పరిష్కరించారు. ఎ. కొత్తపల్లి నుంచి వచ్చిన భూ సమస్యపై విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు కె. అప్పారావు, ఎంపీడీఓ ఎం. వి సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

**- మహిళ టీచర్లకు ఘనంగా సత్కారం**

దేవరాపల్లి, జనవరి 3, మేజర్ న్యూస్ : మండలంలోని తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతదేశంలోనిమొట్టమొదటి మహిళాఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి స్థానిక ప్రధానోపాధ్యాయులు డి ఎస్ ఎస్ వి ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మహిళలపైవివక్షత, వితంతు బహిష్కరణ, సతీసహగమనం అధికంగాఉండే రోజుల్లో అన్నింటిని వ్యతిరేకించి ప్రజల్లో చైతన్యంతీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి, సంఘ సంస్కర్తసావిత్రిబాయి పూలే అన్నారు. బాల్య వివాహాలనురూపుమాపడానికి, మహిళా వివక్షతను నిర్మూలించడానికిమహిళలల్లో చైతన్యం తీసుకురావడమే ముఖ్యమైనపరిష్కారమని భావించి భారతదేశంలో మొట్టమొదటిసారిగా మహిళలకు ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను బోధించినటువంటి ఏకైక మహిళ సావిత్రిబాయి పూలే అన్నారు. పూలే ఆదర్శంగా తీసుకుని బాలికలందరూ మరింత మెరుగైన విద్యావంతులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణ, శ్రీనివాసరావు, ఎం. మహేశ్వరరావు, త్రినాథ్, జగన్, మనోహర్, మాధవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు

### : ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం, జనవరి 3, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు రావడం సంతోషదాయకమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలో ఓ హోటల్ శ్రీశీ ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్, ఏపీ సర్పంచ్ల సంఘం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం సకాలంలో డైరెక్టుగా సర్పంచుల ఖాతాల్లోని 15 ఫైనాన్స్ నిధులు జమ చేయడం అభినందనీయమని, పల్లె పండుగ వన్, టు కింద నాలుగు వేల కిలోమీటర్ల రహదారుల నిర్మాణం, విద్యుత్తు లైట్లు, పారిశుద్ధ్యం మెరుగు, మురుగు కాలువల ఆధునికీకరణ, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించుట, త్రాగునీరు, సాగునీరు, పిల్ల కాలువలు ఆధునికీకరణ, ఉంటే అనేక సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా నిధులు అందిస్తుందని సర్పంచ్ల సంఘం పోరాట ఫలితమే అని పేర్కొన్నారు. గతంలో పంచాయతీలను నిర్వీర్యం పాలకులు నిర్వీర్యం చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు సాధ్యమంలో, ఉప



ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీలు పురోభివృద్ధి చెందుతున్నాయని, అభివృద్ధి పదములో ముందుకు వెళ్తున్నాయని, గ్రామాల్లో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. చాంబర్ ప్రతినిధులను ఎమ్మెల్యే శంకర్ శాలువాతో సత్కరించి అభినందించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ను చాంబర్ ప్రతినిధులు శాలువతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బానోజీ నాయుడు, రాష్ట్ర ప్రతినిధి అనేపు రామకృష్ణ, శాలివాహనం సర్పంచ్ కాంక్యాన ఆదినారాయణ, సానివాడ సర్పంచ్ రుప్ప లక్ష్మి, ప్రతినిధి  రమణమూర్తి,, పలువురు సర్పంచులు, సర్పంచ్ల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో ఇద్దరు మాజీ మంత్రులు కలయిక

### – డాక్టర్ అప్పలరాజు నివాసానికి వెళ్లిన రాష్ట్ర మాజీమంత్రి ధర్మాన – ఒకరికొకరు నూతన శుభాకాంక్షలు చెప్పుకున్న వేళ – అసంఖ్యాకంగా తరలివచ్చిన వైయస్సార్సీపి ముఖ్య నాయకులు



**పలాస, జనవరి 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇటీవల ఒడిస్సా రాష్ట్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమం చూసుకొని శ్రీకాకుళం బయలుదేరి వెళ్తుండగా మార్గ మధ్యలో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నివాసానికి వెళ్లి ఆతిథ్యాన్ని సేకరించారు.ఈ సందర్భంగా ఇద్దరు మాజీ మంత్రులు పిచ్చాపాటిగా రాజా రాజకీయ పరిస్థితి గురించి చర్చించు కున్నారు. ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అదే విధంగా రాష్ట్ర మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు వైఎస్ఆర్సిపికి చెందిన పలువురు నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొద్దిసేపు ఆహ్లాదకర వాతావరణంలో వైసీపీ శ్రేణుల్లో జోష్ కనిపించింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు యాదవ్,మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగసాయి కృష్ణ యాదవ్,వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, వైయస్ఆర్సీపీ మహిళా నేత సుజాత పండా, వైఎస్ఆర్సిపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి,మందస మండల యువజన నేత సేనాపతి కిషోర్,కర్రి గోపాల్,రాపాక చిన్నారావు, అందాల శేషగిరి,పాలిన శ్రీనివాస్,దువ్వాడ మధుకేశ్వరరావు, ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, బాడ జగన్నాయకులు, మజ్జి హేమ రాజు,నర్తు వెంకటరమణ, మల్ల సురేష్, దువ్వాడ రవి, పైల చిట్టిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో గంజాయికి వ్యతిరేకంగా 3 కె రన్



**అరకులోయ, జనవరి 3, మేజర్‌న్యూస్:** ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో గంజాయికి వ్యతిరేకంగా పోలీసులు శనివారం త్రీ కె రన్ నిర్వహించారు.రాష్ట్ర కూటమి ప్రభుత్వం,ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆదేశాల మేరకు గంజాయి సాగు,అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్న లక్ష్యంతో పోలీసు ఉన్నతాధికారులు త్రీ కె రన్, సైకిల్ ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. పాడేరు డి.ఎస్.పి అభిషేక్ నేతృత్వంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రధాన రహదారి మీదగా పోలీసులు త్రీ కె రన్ నిర్వహించారు.దట్టంగా కురుస్తున్న పొగ మంచును సైతం లెక్కచేయకుండా త్రీ కె రన్ చేపట్టారు.త్రీ కె రన్ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గిరిజన, గిరిజనేతరులు, వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థులు గంజాయికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా పాడేరు డి. ఎస్. పి. అభిషేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,ఏపీ పోలీస్ శాఖ ఆదేశాల మేరకు త్రీ కె రన్ ను నిర్వహించామన్నారు. గంజాయి పండించిన,అక్రమ రవాణాకు పాల్పడిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.కిరండోలు ప్యాసింజర్ రైళ్లు,ఆర్టీసీ బస్సుల ద్వారా గంజాయి తరలిపోకుండా నిఘా పెట్టినట్టు ఆయన తెలిపారు. గంజాయిని నిర్మూలించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలు సహకరించి అవసరమైన సమాచారం అందించాలని ఆయన కోరారు.గంజాయి వలన కలిగే నష్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పొంది తోటి వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు, పోలీసు సిబ్బంది,విద్యార్థులు, వ్యాపారులు,పలు శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్త మృతి

### – నివాళులు అర్పించిన కూటమి సర్పంచ్ అభ్యర్థి  దుడ్డు, ఈశ్వరమ్మ

**అనంతగిరి, జనవరి 3, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ తుమ్మను వలస గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం కుటుంబ సభ్యుడు గొర్లె. రమేష్లి (38) అనారోగ్యం తో మృతి చెందడంతో నేడు తుమ్మనవలస గ్రామంలోని ప్రజలంతా విషదంలో మునిగి పోయారు. విషయం తెలుసుకొన్నా టీడీపీ కొత్తూరు పంచాయతీ గ్రామ కమిటి ఉపాధ్యక్షులు (సర్పంచ్ అభ్యర్థి )దుడ్డు ఈశ్వరమ్మ మృతుడు స్వగృహమునకు వెళ్లి మృతదేహమునకు  నివాళులర్పించి మృతుడు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగ ఉండాలని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో కూటమిసర్పంచ్ అభ్యర్థి గారితోపాటు.టీడీపీ సీనియర్ నాయకులుదుంబరి. నాగేశ్వరావుకపాటి. వీర భద్ర రావుశెట్టి. వెంకట్ రావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## విద్యతో వెలుగు నింపుతున్న మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం..



**నరసన్నపేట, జనవరి 3, మేజర్‌న్యూస్:** దూకులపాడు ప్రాథమికొన్నత పాఠశాలలో శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించిన ఉపాధ్యాయులు, ఆమె స్త్రీ జాతి అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళా విద్యకు బీజం వేశారని, అదే స్ఫూర్తితో ఎందరో జీవితాలలో వెలుగు నింపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులు  భాను బేగం, కె ప్రభావతి, డి.కల్పన లను ఘనంగా ఉపాధ్యాయులు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల  ఇంగ్లీష్ ఉపాధ్యాయులు కె వి రమణయ్య, గణితం ఉపాధ్యాయులు అప్పలనాయుడు, తెలుగు ఉపాధ్యాయులు వి. ప్రసాద్, ఉపాధ్యాయులు  త్రినాధరావు,సచివాలయ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఢి సిరిపురం విచారం వ్యక్తం చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు ఆదర్శం



**సరుబుజ్జిలి, జనవరి 3, మేజర్‌న్యూస్:** ప్రపంచ దేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొంది భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొని నేడు భారతీయులందరికీ ఆరాధ్యుడిగా నిలిచారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఫకీర్ సాహెబ్‌పేట గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో కలిసి శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. పట్టుదలతో విగ్రహాన్ని ఏర్పాటు చేసి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఫకీర్ సాహెబ్‌పేట పూలేఅంబేద్కర్ యువతను అభినందించారు. ప్రపంచంలోని ప్రతి మతానికి ఒక గ్రంథం ఉంటుందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మాత్రం భారతీయులందరికీ పవిత్ర గ్రంథంలాంటిదని ఆయన పేర్కొన్నారు. పటిష్టమైన రాజ్యాంగం ఉండటంతో రాజకీయంగా ఎన్నో క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పటికీ దేశ పరిపాలనా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతోందన్నారు. ఫకీర్ సాహెబ్‌పేట యువత కోరిన కమ్యూనిటీ భవనం నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహనరావు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు బోనెల అప్పారావు, తమ్మినేని చంద్రశేఖర్, టీడీపీ నాయకులు కిల్లి సిద్ధార్థ, పల్లి సురేష్, కిల్లి శేషు,కూటమి నాయకులు కార్యకర్తలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క రైతుకు నూతన పాసుపుస్తకాలు అందజేస్తాం తాసిల్దార్ అంబేద్కర్



**రావికమతం, జనవరి 3, మేజర్‌న్యూస్:** మొదటి విడత రీ సర్వే పూర్తి అయిన గ్రామాల రైతులు అందరికీ పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తామని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. మండలంలో కవ్వగుంట లో 486,కోమీర లో 417, మరుపాక లో 1147 మంది రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు శనివారం పంపిణీ చేశారు. ఈ గ్రామాలలో తప్పులు దొర్లిన పాస్ పుస్తకాలు సవరించిన పిదప సంబంధిత రైతులకు పంపిణీ చేస్తామని చెప్పారు. బ్యాంకులో రుణాలు పొందిన రైతులుకు చెందిన పాసు పుస్తకాలను సంబంధిత బ్యాంకు సిబ్బందికి అందజేస్తామన్నారు. రుణాలు తీర్చిన తరువాత బ్యాంకు సిబ్బంది రైతులకు కొత్త పాసుపుస్తకాలు ఇస్తారని వివరించారు. పంపిణీ చేసిన పాస్ పుస్తకాల్లో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఈ.సి.ఎస్ పాలిటెక్నిక్ విద్యార్థులకు బహుమతులు



**కసింకోట / మునగపాక, జనవరి 3, మేజర్‌న్యూస్:** పోలీసు డిపార్ట్మెంట్ అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా "మాదక ద్రవ్యాల వాడకం వలన సమాజంలో దుష్పరిణామాలు మరియు వాటి వాడకాన్ని నిరోధించుటలో యువత పాత్ర" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఆర్.ఈ.సి.ఎస్ పాలిటెక్నిక్ విద్యార్థులు జి.జీవితకు మొదటి బహుమతి, కె.మోష్మి మధులికకి రెండవ బహుమతి, మోక్షితకు తృతీయ బహుమతి వచ్చాయి అని; ఈ రోజు అనకాపల్లి ఎన్.టి.ఆర్ స్టేడియంలో జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో డీఎస్పీ ఎం శ్రావణి మరియు కశింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు వారి చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఉమా శంకర్ తెలియచేశారు. బహుమతి పొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపాల్ కె.శివ, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఆర్ఏసిఏ ఆధ్వర్యంలో పలకల పంపిణీ



**అరకులోయ, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని చొంపి పంచాయతీ, పప్పుడువలస గ్రామ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ ఆర్ ఏ సి ఏ)మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి శనివారం పలకలు పంపిణీ చేశారు. జాతీయ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం, సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకొని విద్యనభ్యసిస్తున్న గిరిజన పిల్లలకు ఆమె పలకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పప్పుడువలస పాఠశాల ఉపాధ్యాయిని కె.జయంతి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి, జనవరి 3, మేజర్‌న్యూస్:** నేషనల్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రామ్ (జనవరి 1-31, 2026) లో భాగంగా అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటనారాయణ నేతృత్వంలో పట్టణంలోని ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతకు సంబంధించి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు.పార్కింగ్ నిబంధనల ప్రకారం నో పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు నిలపరాదన్నారు. ఆటో స్టాండ్ నిబంధనలలో భాగంగా కేటాయించిన ఆటో స్టాండ్ల నుంచే ఆటోలు నడపాలి. జంక్షన్ల వద్ద జాగ్రత్తలు తీసుకోశాలని, ప్రధాన కూడళ్ల వద్ద, బస్టాండ్ సమీపంలో వాహనాలు ఆపరాదన్నారు. ఏఎన్పీఆర్ కెమెరాల హెచ్చరికలు దృష్టిలో ఉంచుకోవాలని, కొత్తూరు, నెహ్రూ చౌక్ జంక్షన్ల వద్ద ట్రాఫిక్ ఉల్లంఘనలకు కెమెరాల ద్వారా జరిమానాలు విధిస్తామన్నారు. కావున ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని పోలీసులు కోరుతున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

– డిఎస్పిఅభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు

– బార్క్ రోడ్లో మూడు కిలోమీటర్ల రన్




**అచ్యుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** గంజాయి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత, ప్రజలను చైతన్య పరిచేందుకు చేపట్టిన అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సందరరేగా పరవాడ డిఎస్పి వి. విష? స్వరూప్ ఆధ్వర్యంలో బార్క్ రోడ్లో మూడు కిలోమీటర్ల రన్ లో పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందరరేగా డిఎస్పీ విష? స్వరూప్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోలీసుశాఖ యాత్రను చేపట్టిందన్నారు. మత్తు పదార్థాలకుఅలవాటు పడినవారి సమాచారం 1972 నెంబర్కు తెలియజేయాలని, వారిలో మార్పు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. అనంతరం మూడు కిలోమీటర్ల రన్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పి కృష? చైతన్య, సీఐలు చంద్రశేఖర రావు, సిహెచ్ నర్సింగరావు, ఎస్సైలు ఉపేంద్ర, సుధాకర్ రావు ప్రసాద్ రావులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో అందరూ సమానమే

: ఏపిఎం బాలరాజు



**మునగపాక, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో వెలుగు ఆఫీసు నందు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వసంతలక్ష్మి ఆధ్వర్యంలో జెండర్ పై జెండర్ కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమం లో సమాజంలో గానీ కుటుంబంలో గాని ఆడ మగ అని తేడా లేకుండా అందరు సమానమే అనే భావంతో ఉండాలని , అందరికి సమానవకాశాలు ఉండాలని, మరియు కాల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందరికి అవగాహన కార్యక్రమం చేయడం మరియు ర్యాలీ చేయడం జరిగింది, మహిళలకు అన్ని రకాల పనులలో మహిళలే కాకుండా పురుషులు భాగస్వామ్యం అయి సహకారం అందించి పాలు పంచుకోవాలని. ఆడపిల్ల ను బాగా చదివించలి అని. బాల్య వివహాలు నిర్మూలన చెయ్యాలి అని. మహిళా మణులు ఆర్థికంగా బలోపేతం కావాలి అని. అందరికి శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో ఏపీఎం బాలరాజు, సీసీలు వేణు,శ్రీను , అనురాధ, మోది నాయుడు, నాగమణి, ఎకౌంటెంట్ వెంకటలక్ష్మి, త్రివేణి పాల్గొన్నారు.

## పెరగట్టు పాలెం గిరిజనులకు రోడ్డు పక్కన ఇళ్లస్థలాలు మంజూరు చేయాలి ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ



**రావికమతం, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలో గుడ్డిప పంచాయతీ పెరగట్టు పాలెం గిరిజనులకు రోడ్డు పక్కన ఇళ్ల స్థలాలు తో పాటు పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎంపిటిసి గెంజి సూర్యనారాయణ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ గ్రామానికి చెందిన 15 కుటుంబాల గిరిజనులను చోడవరం ఎమ్మెల్యే కార్యాలయానికి శనివారం తీసుకెళ్లారు. ఈ గ్రామం రహదారికి దూరంగా ఉన్నందున విద్య వైద్యం రవాణా తదితర మౌలిక సౌకర్యాలు కు నోచుకోలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ దృష్ట్యా రావికమతం నుంచి తట్టబంద వెళ్లే రహదారి పక్కన ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**అచ్చుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టీ.ఎఫ్) ఆధ్వర్యంలో అచ్యుతాపురం మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.తిమ్మరాజుపేట ప్రాథమిక పాఠశాలలో యూటీఫ్ రాష్ట్ర కౌన్సెలర్ ఎం వెంకటప్పారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు సావిత్రీబాయి ఘనతను తెలిపే నృత్య రూపకాన్ని ప్రదర్శించారు.కొండకర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జరిన సావిత్రీబాయి జన్మదిన వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరావు గారు, వ్యయామోపాధ్యాయులు రాము ఉప్పాడ లు పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు.అచ్యుతాపురం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జరిగిన వేడుకల్లో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీమతి వి శ్రీలక్ష్మి గారు పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి స్ఫూర్తితో బాలికలంతా కష్టపడి చదవాలని స్త్రీ పురుష సమానత్వాన్ని సాధించాలని కోరారు సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే తో కలసి బాలికల విద్య కోసం ఎంతగానో కృషిచేసారని, సావిత్రీబాయి పూలే ఈ సమాజంలోని అనేక దూరాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సెలర్ వెంకటప్పారావు , జిల్లా కార్యదర్శి రాము ఉప్పాడ, మండల శాఖ అధ్యక్షుడు రవి, ప్రధానకార్యదర్శి సూర్యలక్ష్మి, గణేష్, ఇందు, కెజిబివి ప్రిన్సిపాల్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**అరకులోయ, జనవరి 3, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా గిరిజన రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ తెలిపారు. అరకులోయ మండలం,లోతేరు పంచాయతీ,బొర్రాకాలువలస గ్రామంలో గిరిజన రైతులకు ఆమె శనివారం కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ గతంలో ఉన్న పుస్తకాల్లోని తప్పులను సవరించి కూటమి ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను గిరిజన రైతులకు అందజేస్తున్నామన్నారు. వెబ్ ల్యాండ్ వివరాలతో కూడిన ఈ సరికొత్త పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు పూర్తి భరోసా కల్పిస్తుందని ఆమె చెప్పారు. గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ప్రజా ప్రతినిధుల సమక్షంలో కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశించామన్నారు. ఈ నేపథ్యంలో రెవిన్యూశాఖ అధికారులు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో గిరిజన రైతులు స్వయంగా తప్పనిసరిగా హాజరై తమ వద్ద ఉన్న పాసు పుస్తకాలను సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను స్వీకరించాలని ఆమె సూచించారు. ఈ కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను గిరిజన రైతులు నివాస గృహాల్లో భద్రంగా ఉంచి సద్వినియోగపరుచుకోవాలని తిరుమణి శ్రీ పూజ అన్నారు. అనంతరం మండలంలోని సుంకరమెట్ట పంచాయతీకి చెందిన పిరిబంద గ్రామ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలను అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటిడిఏ పిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కె.కుమారస్వామి, భూ రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పి.గోవింద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పట్టాసి. శంకరరావు,గ్రామ రెవెన్యూ అధికారి ఎస్.నవీన్ బాబు, సర్పంచ్ జి.కళావతి,పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**అరకులోయ, జనవరి 3, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆకళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు నేతృత్వంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి గొప్ప రచయిత్రి అని, అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలని అనునిత్యం తప్పించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో. సాయిరాం మాట్లాడుతూ సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత చాలా గొప్పదన్నారు. ఆమె తన భర్తకు తోడు,నీడగా నడవడం మాత్రమే కాక స్వయంగానే ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి అని, ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజన సీలిగా స్ఫూర్తిదాయనిగా ఎదిగిన నాయకురాలన్నారు. 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి ఫలితంగా కులం వర్గం లింగ వివక్ష వంటి శక్తులన్నీ తలవంచక తప్పలేదని ఆయన తెలిపారు. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అనేక ఉద్యమాలు నడిపారని, వితంతువులకు వివాహాలు నిర్వహించారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.శశి కుమార్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కె.ధర్మరావు,కామర్స్ అధ్యాపకులు కె.బాలరాజు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నాయికి రమేష్, టిడిపి నాయకుడు,చినలబుడు పంచాయతీ మాజీ సర్పంచ్ వంతల.పూర్ణ,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు వంతల. ద్రౌపది,పెదలబుడు మేజరు పంచాయతీ అధ్యక్షుడు పూజారి లక్ష్మీపతి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో సంకల్పం ర్యాలీ

**– మాదక ద్రవ్యం మత్తులో పడవద్దు బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు బ్రో అంటూ నినాదాలు – డ్రగ్స్ కు వ్యతిరేకంగా నిర్వహించిన సంకల్పం ర్యాలీకు ప్రజల నుండి విశేష స్పందన**



**నర్సీపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం అబిడ్స్ సెంటర్లో 2000 మంది తో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో కలిసి పోలీసులు సంకల్పంర్యాలీ నిర్వహించారు. నవంబర్ నెలలో పాయకరావుపేట నుంచి ఇచ్చాపురం వరకు సంకల్పం పేరుట ప్రభుత్వం నిర్వహిస్తున్న గంజాయి అవగాహన ర్యాలీ ముగింపు సందర్భంగా డివిజన్ స్థాయిలో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామని డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు ఈర్యాలీకి జూనియర్ సివిల్ జడ్జి శ్రీధరణి జెండాఊపి ప్రారంభించారు. స్థానిక అబిడ్ సెంటర్ నుండి శ్రీకన్య కూడలి వరకు డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ ని మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని వారి కష్టాలు జ్ఞాపకం చేసుకొని బాగా చదువుకొని ఉన్నతి స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో టెన్త్ ఇంటర్ .మరియు మహిళలు డ్రగ్స్ బారిన పడుతున్నారని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం కాలేజీలలో పాఠశాలలలో గ్రామాల్లో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని గంజాయి నిర్మూలన కోసం పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయి రవాణా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి. చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేకమైన నిఘా వర్గాల ద్వారా డవునూరు కేడీపేట మాడుగుల ఇతర ప్రాంతాల లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు ఇటీవల కాలంలో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేస్తూ గంజాయి కు అలవాటు పడి నర్సీపట్నంను గంజాయి రవాణాకు అడ్డాగా మార్చుకొని గంజాయి డాన్ గా మారి ఇతర దేశాలతో కూడా సంబంధాలు పెట్టుకొని అడ్డంగా దొరికిపోయిందని డీఎస్పీ శ్రీనివాసరావు గుర్తు చేశారు. విద్యార్థిని విద్యార్థులు ప్రజలు గమనించి గంజాయికి బానిసలు కావద్దని డ్రగ్స్ జోలికి పోవద్దని తెలిపారు. ఈర్యాలీలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్.కె గఫూర్, ఎల్ రేవతమ్మ,, అప్పన్న సబ్ ఇన్స్పెక్టర్లు ఉమామహేశ్వరరావు. పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్. కోటవురట్ల ఎస్సై రమేష్ .నాతవరం ఎస్సై రామారావు. రూరల్ ఇన్స్పెక్టర్ రాజారావు. దామోదర్ మరియు పోలీసు సిబ్బంది,పలు స్కూల్స్, కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

# వేపగుంట లో ఆరుగురు పేకాట రాయళ్లు అరెస్ట్



**పెందుర్తి, జనవరి 3, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేపగుంట బంటా కాలనీ సమీపంలో ఉన్న నూకాలమ్మ దేవాలయం వద్ద బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ ప్రాంతంలో పేకాట జరుగుతోందన్న సమాచారంతో పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. తనిఖీల సమయంలో ఆరుగురు వ్యక్తులు వృత్తాకారంగా కూర్చుని మధ్యలో డబ్బులు పందెంగా పెట్టి "కోత ముక్క" పేకాట ఆడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు వారిని అక్కడికక్కడే అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి పేకాటకు ఉపయోగించిన రూ.4,250 నగదుతో పాటు 52 పేక ముక్కల కట్టను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తును ఏఎస్ఐ బి. కాళీ ప్రసాద్ అప్పగించినట్లు సీఐ సతీష్ తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన పెందుర్తి సీఐ. తమ పరిధిలో ఎక్కడైనా పేకాట లేదా ఇతర అక్రమ కార్యకలాపాల పై సమాచారం తెలిసిన వెంటనే 112 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# ఉచిత బిపి,షుగర్ వైద్య సేవలు

**పూర్ణమార్కెట్, జనవరి 3, మేజర్‌న్యూస్:** స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ వన్ టౌన్ ప్రాంతంలో ఉన్న శ్రీ స్వామి వివేకానంద సంస్థ ప్రాంగణంలో ప్రతి నెల మొదటి శనివారం ఉచితంగాబిపి, షుగర్ తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే డాక్టర్ సూర్య తేజ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య తేజ మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని, క్రమం తప్పకుండా మందులు వాడాలని, సమయానికి భోజనం చేయాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని సంస్థ అధ్యక్షులు అప్పారావు కోరారు. ఈ వైద్య శిబిరంలో పుండరీ కాక్షయ్య , ప్రసాద్ నాయుడు, కమల ప్రియ, కేశవరావు, సాయి,రవి తదితరులు పాల్గొన్నారు.





ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రధాన ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్,పార్లమెంట్ సమన్వయకర్త బొట్టేటి ప్రసాద్, మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, చింతలపూడి వెంకట్రామయ్య,డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్‌విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, తదితరులు.

# గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం మధురవాడ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**మధురవాడ, జనవరి 03, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం మధురవాడ కార్యాలయంలో డిసెంబర్ 21వ తేదీన (59/2012) కార్యవర్గం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం ఆపధర్మ అధ్యక్షులు చలుమూరి నాయుడు బాబు ఆధ్వర్యంలో (59/2012) నూతన కార్యవర్గం ఏర్పాటు చేసారు. నూతన కార్యవర్గంలో చలుమూరి నాయుడు బాబు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా సూరెడ్డి సత్యనారాయణ, కార్య నిర్వాహక అధ్యక్షులుగా దొగ్గ దుర్గాప్రసాద్ప్రధాన కార్యదర్శిగా బాదిరెడ్డి రవిశంకర్,కోశాధికారిగా సిరిపరపు గౌరీ శంకర్,సహాయక కార్యదర్శిగా అన్నెపురెడ్డి రమణ, మడక ఈశ్వరరావు, బైపు రెడ్డి రమేష్ నాయుడు, నేతింటి గణపతి ఉపాధ్యక్షులుగా పెద్దింటి గోపాలరావు, తురపాడ రామకృష్ణ, రొంగలి సంతోష్ కుమార్, ద్వారపురెడ్డి కృష్ణ, జాగాన ఆదినారాయణ, కొల్లి కోటేశ్వరరావు, ద్వారపురెడ్డి కృష్ణ గౌరవ అధ్యక్షులుగా చలుమూరి నాయుడు బాబు, ప్రచార కార్యదర్శిగా బొమ్మి రామారావు,యువత అధ్యక్షులుగా దొగ్గ గణేష్, యువత ఉపాధ్యక్షులుగా జాగారపు సతీష్ నియమించబడ్డారు. ఈ నూతన కార్యవర్గం సభ్యులు 2026 జనవరి 3 శనివారం ప్రమాణ స్వీకారం చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం మధురవాడ కార్యాలయంలో గౌరవ అధ్యక్షులుగా చలుమూరి నాయుడు బాబు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం మధురవాడ (59/2012) నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు వెలమ కుటుంభ సభ్యులలో ఎవరికైనా ఆరోగ్య పరంగా ఇబ్బందులు పడే వారిని గుర్తించి వారిని ఆరోగ్యంగా మెరుగు పడే విధంగా సహకరిస్తామని, నిస్పక్ష పాతంగా వ్యవహరిస్థామని అన్నారు. విద్యాపరంగా సహాయం కోరేవారికి సహకరిస్తామని అన్నారు. వివాహ వేదికలు ఏర్పాటు చేసి వెలమ సభ్యులను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు అనిల్ కుమార్ మాజీ అధ్యక్షులు, బండారు లక్ష్మణ కుమార్ సీనియర్ సలహాదారులు, పెద పెంకి శశి కాంత్ (రిటైర్డ్ మాస్టర్), తెంటు సూర్యనారాయణ (రిటైర్డ్ మాస్టర్ )మధురవాడ వెలమ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్' పై అవగాహన సదస్సు

**అక్కయ్యపాలెం, జనవరి 3, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత అలవర్చుకోవడంతో పాటు, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్' ఎంతో దోహదపడుతుందని సంస్థ జాయింట్ సెక్రటరీ పి. కృష్ణవేణి అన్నారు. స్థానిక నరవ లోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(అటానమస్)లో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కమిషనర్ ఆర్. మధుసూదనరావు, జాయింట్ సెక్రటరీ పి. కృష్ణవేణి, ఏఎల్‌టీఎస్ అర్షద్ షరీఫ్, హెచ్‌డబ్ల్యూబీ ఎస్. హేమల, నజ్మా భాను, స్టేట్ మీడియా కోఆర్డినేటర్ బాషా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. ప్రదీప్ వర్మ, ఏవో సుబ్బరాజు, ఓఎస్డీ గాయత్రి రామ్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్ పాల్గొన్నారు. ఇంగ్లీష్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం. సుదీప్తి పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# పద్మనాభం యూరియా కష్టాలు

**• స్టాక్ వచ్చి మూడు రోజులు గడుస్తున్నా పంపిణీ చేయని అధికారులు • సకాలంలో యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు • ఇదే అదునుగా రైతులను నిలువ దోపిడి చేస్తున్న వ్యాపారులు**



**పద్మనాభం, జనవరి 03, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో రైతులకు సకాలంలో యూరియా అంధక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. రైతు భరోసా కేంద్రాలకు స్టాక్ వచ్చి మూడు రోజులు గడుస్తున్న అధికారులు పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు అధికారులపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. రైతుబంధు కేంద్రాల్లోని యూరియా స్టాక్ పెట్టుకొని రైతులకు పంపిణీ చేయకపోవడం వెనక మరో కోణం దాగి ఉన్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. అదేంటంటే రైతు భరోసా కేంద్రాల్లో ఉన్నటువంటి యూరియా ను సకాలంలో రైతులకు పంపిణీ చేయకపోవడం వలన బయట మార్కెట్ లో వ్యాపారస్తుల దగ్గర ఉన్నటువంటి యూరియా ను సుమారు రూ. 1,600 ల విలువ గల గడ్డి మందు కొంటే తప్ప యూరియా ఇవ్వటం జరగదనే రీతిలో రైతులను నిలువ దోపిడీ చేస్తున్నవారికి సహాయం చేయడానికి మాత్రమే ఇలా కాలయాపన చేస్తున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఒకవైపు గడ్డి మందు కొనలేక మరొకవైపు యూరియా దొరకక స్థానికంగా ఉన్న రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. శనివారం కొన్ని పంచాయతీలలో ఉన్నటువంటి యూరియాను రైతులకు ఇవ్వటానికి అధికారులు సన్నాహాలు చేయగా, ఒకేసారి రైతులందరూ పెద్ద ఎత్తున కృష్ణాపురంలో ఉన్నటువంటి రైతు భరోసా కేంద్రానికి చేరుకోగా అక్కడ తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా కంగారు పడినటువంటి గ్రామ స్థాయి అధికారులు పద్మనాభ మండల వ్యవసాయ అధికారి చలం కు తెలపగా, వెంటనే పద్మనాభం మండల వ్యవసాయ అధికారి పద్మనాభం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ కి ఫోన్ చేసి రైతులు ఒకేసారిగా ఎక్కువమంది రైతు భరోసా కేంద్రానికి చేరుకోవడం వలన తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని, ఇటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ ను రైతు భరోసా కేంద్రానికి పంపమని కోరగా, వెంటనే స్పందించిన సీఐ కృష్ణాపురం పంచాయతీలో ఉన్నటువంటి రైతు భరోసా కేంద్రానికి ఇద్దరు కానిస్టేబుల్ ను పంపించి పరిస్థితిని అదుపులోనికి తీసుకువచ్చారు. గతంలో ఎప్పుడూ కూడా ఇటువంటి పరిస్థితి ఎదుర్కోలేదని ఇలా పోలీసులను బందోబస్తుగా పెట్టి యూరియా ఇవ్వటానికి ముఖ్య కారణం స్టాక్ రైతు భరోసా కేంద్రాలలో ఉన్నప్పటికీ రైతులకు పంపిణీ చేయకుండా కాలియాపన చేశారని, దీనివలన ఇటువంటి పరిస్థితి ఎదుర్కోవాల్సి వచ్చిందని స్థానికంగా ఉన్న రైతులు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ వ్యాపారస్తుల మేలుకోరి ఇలా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని, రైతులను నిలువు దోపిడీ చేస్తున్న వ్యాపారస్తులపై తగు చర్యలు తీసుకోవాలని, రైతులకు సకాలంలో స్టాకు ఉన్నప్పటికీ పంపిణీ చేయని అధికారులపై కూడా తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను రైతులు వేడుకుంటున్నారు.

# భీమిలి లో బెల్ట్ షాపులపై పోలీసుల దాడి



**భీమిలి, జనవరి 03, మేజర్‌న్యూస్:** భీమిలి జోన్ మూడవ వార్డు ఎగువు పేట, నేరెళ్లవలస కాలనీలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న భీమిలి పోలీసులు సబ్ ఇన్స్పెక్టర్ జె సురేష్, లలిత్ ఆదిత్య,సిబ్బంది కలిసి రెండు బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 36 మద్యం బాటిళ్లు,10 బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసుల దాడులలో దొరికినటువంటి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమల రావు తెలిపారు. అంతేకాకుండా ఇదే ప్రాంతంలో సరైన పత్రాలు లేని మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు సర్క్యూట్ ఇన్స్పెక్టర్ బి తిరుమలరావు తెలియజేశారు.

# ఇంటర్ పాలిటెక్నిక్ పోరులో 'విశాఖ కళాశాల జయకేతనం



**అక్కయ్యపాలెం, జనవరి 3, మేజర్‌న్యూస్:** క్రీడా మైదానంలో నరవలోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సత్తా చాటారు. కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా మూడు రోజుల పాటు (డిసెంబర్ 2931) హోరాహోరీగా సాగిన "ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్"లో విశాఖ విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో పతకాల వర్షం కురిపించారు. ఈ క్రీడా సంబరాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్థానాలను కైవసం చేసుకున్నారు: వాలీబాల్ (బాలికలు): ప్రత్యర్థులను చిత్తుచేసి విన్నర్స్ (ప్రథమ స్థానం) గా నిలిచారు. వాలీబాల్ (బాలురు): హోరాహోరీ పోరులో రన్నర్స్ (ద్వితీయ స్థానం) గా నిలిచారు. 200 మీటర్ల పరుగు (బాలికలు): కె. ధనలక్ష్మి (మొదటి సంవత్సరం ఈ.ఈ.ఈ) బంగారు పతకం. ట్రిపుల్ జంప్ (బాలురు): ఎస్. రాజేష్ (మొదటి సంవత్సరం ఈ.ఈ.ఈ) సిల్వర్ మెడల్. 200 మీటర్ల పరుగు (బాలురు): ఆర్. హర్షిత్ కుమార్ (మెకానికల్ తృతీయ సంవత్సరం) బ్రాంజ్ మెడల్. కళాశాల కీర్తిని ఇనుమడింపజేసిన విజేతలను ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా. జి.వి. ప్రదీప్ వర్మ, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్, ఏవో సుబ్బరాజు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్లు ఎస్. కుశరాజు, ఎ. రాజేష్, మరియు మెకానికల్ అధ్యాపకులు సతీష్ తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జీవిఎంసీలో నిబంధనలకు పాతర

## –వైసిపి లీగల్ సార్ సీనియర్ న్యాయవాది పాకా సత్యనారాయణ

**ఆశీలమెట్ట, జనవరి 3, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని వైసిపి లీగల్ సెల్ సీనియర్ న్యాయవాది పాకా సత్యనారాయణ ఆరోపించారు. జివీఎంసి గాంధీ విగ్రహం వద్ద శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపించడం సరికాదన్నారు. జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ నియామకంలో నిబంధనలకు పాత్ర వేయడంపై ఛాలెంజ్ చేస్తూ హైకోర్టులో రిట్ పిటీషన్ వేశానని తెలిపారు. రాష్ట్ర పాయింట్ ఇంప్లిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు అధికారులు ఉన్న వారి బంధువులకు పోస్టింగ్ ఇవ్వరాదని అన్నారు ఎనిమిది జోనల్ నుంచి పది జోన్లు అయితే ఎప్పుడు చేశారో కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు కోర్టులో పెండింగ్లో ఉండగా కోర్టును గౌరవించకుండా నియమకాలు చేయడం చట్ట విరుద్ధమని కేతువు పలికారు ఎస్సీలకు ఓసి మహిళలకు కూడా నియామకాలు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.



# ఈ నెల 5న తాగునీటి సరఫరాకు అంతరాయం

## జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు పల్లం రాజు



**విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో పలు ప్రాంతాలలో ఈ నెల 5న తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా మెయింటెనెన్స్ విభాగం పర్యవేక్షక ఇంజనీరు పల్లంరాజు శనివారం ఒక ప్రకటన తెలియజేసారు. జీవీఎంసీ నరవ నీటి శుద్ధి కేంద్రం నందు పైపులైన్లపై ఫ్లో మీటర్స్ అమర్చుట , నీటి శుద్ధి కేంద్రం మరమ్మతులు చేయునున్న నేపథ్యంలో సోమవారం ఉదయం 9 గంటల నుండి జనవరి 6 ఉదయం 9 గంటల వరకు దిగువ తెలుపబడిన ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.జీవీఎంసీ 8వ వార్డు నుంచి 11 వార్డుల పరిధిలోని ఆరిలోవ, తాటిచెట్లపాలెం, ఎండాడ, మధురవాడ, 12 వ వార్డు నుంచి 27 వార్డుల పరిధిలోని పాత వెంకోజిపాలెం మొదలగు ప్రాంతాలు, 28 వ వార్డు నుంచి 39 వార్డుల పరిధిలోని దశపల్లా హిల్స్, సాలిపేట, అల్లిపురం మొదలగు ప్రాంతములు. 41 వ వార్డు నుంచి 57 వార్డుల పరిధిలోని రైల్వే న్యూ కాలనీ, అక్కయ్యపాలెం మొదలగు ప్రాంతములు. పెందుర్తి జోన్ పరిధిలోని శ్రీరామనగర్, శ్రీనుబాబునగర్, అజంతా పార్క్, టైలర్స్ కాలనీ, ఉడా కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురుగా, ఆర్.ఆర్.వి.పురం రజక కాలనీ మొదలగు ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రజల త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగానికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కోరారు. అత్యవసరం అయిన ప్రదేశములలో, నీటి ట్యాంకర్లు ద్వారా నీటిసరఫరా చేయుబడునని ,నీటి ట్యాంకరు ద్వారా నీరు కావలసిన ప్రజలు టీ ఎస్ ఆర్ -ఏఈ (8297652049), బ్లాక్ 7-ఏఈ(9494915740), ఎండడా -ఏ ఈ (6309860485) & బ్లాక్ 22-ఏ ఈ(9848308813) ఫోన్ నెంబర్లు ద్వారా సంప్రదించవచ్చునని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీరు తెలియజేశారు.

# ఆరిలోవ లో మాదకద్రవ్యాల పై ర్యాలీ విజవంతం చేయండి

## - సిస్టర్ నిర్మల మ్యాచు



**ఆరిలోవ, జనవరి 3, మేజర్‌న్యూస్:** సిస్టర్స్ ఆఫ్ సెయింట్ ఆన్స్ సౌజన్యంతో విశాఖ మరియా మ్యాక్స్ మహిళలు మాదకద్రవ్యాల నిర్మూలనపై కదం తొక్కుతూ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిస్టర్ నిర్మల మ్యాచు తెలియజేశారు. శనివారం ఆరిలోవ అమెరికన్ ఆస్పత్రి వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. జనవరి 12న యూత్ డే సందర్భంగా యువకులు చెడు మార్గం పట్టకూడదు అనే సదుద్దేశంతో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆరిలోవ కాలనీ చివరి బస్ స్టాప్ నుండి ప్రత్యేక ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం తోటగరువు హైస్కూల్ ప్రాంగణంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక సమావేశం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, సెయింట్ ఆన్స్ ప్రావెన్షియల్ అధ్యక్షురాలు రెవరెండ్. సిస్టర్ సాన్ద్రినా, ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు, పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, పెద్ద ఎత్తున యువత పాల్గొని జయప్రదం చేయాలని సిస్టర్ నిర్మల పిలుపునిచ్చారు..

# సావిత్రి భాయి పూలే జన్మదినం సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఓ ఎస్ జి ఫౌండేషన్ సభ్యులు



**ఆనందపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** సావిత్రి భాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఓ ఎస్ జి ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లావేటి జగన్, శివ దళాయి, గోవింద్, లావణ్య, శంకర్, పోలిరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివ దళాయి మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే భారతదేశ మహిళా విద్యకు తొలి వెలుగు వెలిగించిన మహానీయురాలు అని తెలిపారు. బాలికల విద్య కోసం సమాజంలోని ఎన్నో అవరోధాలను ఎదుర్కొని, విద్యనే ఆయుధంగా చేసుకొని పోరాడిన ధైర్యశాలిగా ఆమె నిలిచారని చెప్పారు.సావిత్రి భాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని నైగావ్ గ్రామంలో జన్మించారు. ఆమె మాలి (ఓబీసీ) వర్గానికి చెందినవారు. భర్త జ్యోతిరావు పూలేతో కలిసి దేశంలో తొలి బాలికల పాఠశాలలను ప్రారంభించి, స్త్రీ విద్య, కుల వివక్ష నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన సంఘ సంస్కర్తగా చరిత్రలో నిలిచారు.ఆమె ఆలోచనలు, ఆదర్శాలు నేటి తరాలకు మార్గదర్శకమని, ప్రతి ఒక్కరు ఆమె బాటలో నడవాలని ఈ సందర్భంగా పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

# హుస్సేన్ సాగర్ లా చిల్లపేట చెరువును అభివృద్ధి

## భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమిలి, జనవరి 03, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ హుస్సేన్ సాగర్ మాదిరిగా చిల్లపేట చెరువును ఆహ్లాదభరిత ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి శనివారం ఆయన చిల్లపేట చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో చిల్లపేట చెరువు స్థానికులు సేద తీరే ప్రాంతంగా చేయాలని చెప్పారన్నారు. అయిదేళ్ల వైసీపీ హయంలో చెరువు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఎన్.ఆర్.ఐ. హాస్పటల్ సహా చుట్టుపక్కల నివాసాల నుంచి వస్తున్న వ్యర్థాలు వల్ల చెరువు కలుషితమవుతోందని చెప్పారు. మురుగునీరు దారి మళ్లించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. స్థానికులు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్.. సైక్లింగ్.. చేయడానికి అనుగుణమైన ట్రాక్ లను నిర్మిస్తామన్నారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు నెల రోజుల్లో సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించామని వివరించారు. అలాగే 36 ఎకరాల్లో విస్తరించి ఉన్న చెరువు సమగ్ర సర్వే చేసి ఆక్రమణలు ఉన్నట్టుగా గుర్తిస్తే తొలగిస్తామని ప్రకటించారు. తగరపువలస బస్ స్టేషన్ ను పీపీపీ మోడల్ లో నిర్మించనున్నామని తెలిపారు. స్మశానానికి వెళ్లడానికి ఇబ్బంది లేకుండా రోడ్డు వదులుతామని చెప్పారు. ఆర్డీఓ సంగీత్ మాథుర్, జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో పైలా రామారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, జీరు సత్యం, కొప్పల కృష్ణ, గండి వెంకటేష్, గరికిన ఎల్లాజీ (కింగ్), నరవ రామారావు, దేవుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ జోన్ కార్యాలయం ప్రారంభం



**విశాఖపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధి దిశగా, జిపిఎంసి పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వస్తీకరణ చేయడం జరిగిందని పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు), జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం వారిరువురు జీవీఎంసీ 52వ వార్డు పరిధిలోని ఎన్ఏడి జంక్షన్ గౌరీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వెస్ట్ జోనల్ కార్యాలయాన్ని కార్పొరేటర్లు శరగడం రాజశేఖర్, గల్లా చిన్న, వెస్ట్ జోనల్ కమిషనర్ బి.రాము,ఇతర జోనల్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు జోనల్ కార్యాలయంలో గల అన్ని విభాగాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా 52 వార్డు పరిధిలో ఎన్ఏడి వద్ద వెస్ట్ జోన్ జోనల్ కార్యాలయాన్ని జీవీఎంసీ కమిషనర్ తో కలిసి ప్రారంభించామని తెలిపారు. ప్రజలకు చేరువలో రాజకీయ నాయకులు, అధికారులు ఉంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలు



ఫలాలు అందరికీ అందుతాయిని తెలిపారు. అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే వెస్ట్ జోన్ పరిధిలో సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్న సమస్యలను, రహదారుల విస్తరణ, పలు ఇంజనీరింగ్ పనులు, టిడ్కో గృహాలు, ప్రజలకు అందించే తాగునీరు, వీధి దీపాల నిర్వహణ మొదలైన సమస్యలను పరిష్కరించాలన్నారు.అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని నూతనంగా ఏర్పాటు చేసిన వెస్ట్ జోన్ కార్యాలయంలో ప్రజలు ప్రభుత్వం అందించిన సేవలను వినియోగించుకోవాలని, అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సేవలను ప్రజలకు అందించేలా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. వెస్ట్ జోను నూతన ప్రదేశంలో ఏర్పాటు అయినందున ప్రజలకు అవగాహన కల్పించే దిశగా సచివాలయ కార్యదర్శులు ప్రజలకు తెలియపరచాలని కమిషనర్ ఆదేశించారు. త్వరలో జరగబోయే వెస్ట్ జోన్ జోనల్ స్థాయి సమీక్షకు, ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు తెలియపరచి వెస్ట్ జోన్ లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర ప్రతిపాదనలకు సంబంధించి నివేదికలను తయారుచేసి సిద్ధంగా ఉంచాలని జోనల్ కమిషనర్ రాముకు కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి ప్రశాంతి, వెస్ట్ జోన్ జోనల్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ



**దేవరాపల్లి, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిలకింతాడ, కలిగొట్ల గ్రామాల్లో శనివారం తహసీల్దార్ పి. లక్ష్మీదేవి ఆధ్వర్యంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు, టిడిపి మండల ఉపాధ్యక్షులు కొమర బాబురావు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ వైస్ చైర్మన్ కొప్పాక కాసుబాబు, వీఆర్వోలు వి. రామకృష్ణ, ఎస్. బంగారప్ప, రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల జన్మదిన వారోత్సవాల్లో భాగంగా పలు క్రీడా పోటీలు ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 3, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జన్మదిన వారోత్సవాల వేడుకలు సందర్భంగా కూటమి నాయకులు ఏర్పాటుచేసిన పలు క్రీడా కార్యక్రమాలలో భాగంగా అనకాపల్లి మండలం తుమ్మపాల లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు, కసింకోట మండలం కన్నురుపాలెం గ్రామం లో జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్, బయ్యవరం గ్రామం లో జిల్లాస్థాయి కబడీ పోటీలు, కసింకోటలో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ మరియు అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం లో మండల స్థాయి ముగ్గుల పోటీలు కూటమి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్యే కొణతాల జన్మదిన వారోత్సవాల భాగంగా ఈ కబడీ పోటీలు నిర్వహిస్తున్న నాయకులందరికీ అభినందనలు తెలియజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని పోటీల్ని వీక్షించారు.

## వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోండి ఎండిఓ మహేష్



**రావికమతం, జనవరి 3, మేజర్‌న్యూస్:** పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ఎండిఓ మహేష్ ఆదేశించారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్షల వంద రోజులు యాక్షన్ ప్లాన్ కార్యక్రమం పై ఎండిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు రాస్తున్న 80 మంది విద్యార్థులలో 20 మంది విద్యార్థులు వెనుకబడి ఉన్నట్టు గుర్తించారు. యాక్షన్ ప్లాన్ ప్రారంభమై నెల రోజులు గడిచినందున ఆలస్యం చేయకుండా వెనుకబడిన విద్యార్థులు కు ప్రత్యేక శిక్షణ ఇచ్చి పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయం కు బీరువా బహుకరణ



**నర్సీపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం కానుకగా మలిరెడ్డి రాఘవ కుమారి వారి తల్లిదండ్రులు మలిరెడ్డి సూర్యనారాయణమూర్తి, మలిరెడ్డి పద్మావతి జ్ఞాపకార్థముగా గ్రంథాలయమునకు ఫైల్స్ ఉంచుకొనుటకు గాను సుమారు 7.500 రూపాయలు విలువైన ఒక స్టీల్ బీరువాను గ్రంథాలయ అధికారిణి . దమయంతి కిఅంద చేసారు. రాఘవ కుమారి ఇదివరకే గ్రంథాలయమునకు దేశ నాయకుల చిత్రాపటాలను బహుకరించారని గ్రంథాల అధికారి దమయంతి తెలిపారు. హైదరాబాదులో ఉన్న గ్రంథాలయ అధికారిని భర్త చిన్ననాటి స్నేహితుడు నిట్టల. శ్రీధర్ గ్రంథాలయాన్ని సందర్శించి అప్పటికే మూడు సీసీ కెమెరా ఉండడం గమనించి ఒక సీసీ కెమెరా మరియు మానిటర్లను ఏర్పాటు చేయించి వెళ్లారు. వీరికి గ్రంథాలయ అధికారిణి దమయంతి మరియు పాఠకులు, యువతి యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ



**మునగపాక, జనవరి 3, మేజర్ న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామంలో శుక్రవారం రాజముద్ర తో ముద్రించిన భూమి పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి, జనసేన నాయకుడు మొల్లేటి ఆనంద్, వీఆర్వో సముద్రం చేతుల మీదుగా పంపిణీ చేశారు, అలాగే తోటాడలో సర్పంచ్ దొడ్డి కోటేశ్వరరావు, ఎంపిటిసి కాంద్రేగుల వెంకటలక్ష్మి, వీఆర్ఓ కన్నారావు చేతుల మీదగా పంపిణీ చేశారు, నాగులపల్లి లో బ్యాంకు చైర్ పర్సన్ ఎల్లపు భాస్కరరావు, ఎంపిటిసి మల్ల కాశి సురేష్ వీఆర్వో ఎస్ పూర్ణ మహేష్, మహేష్, సెక్రటరీ రమణ రైతులకు అందజేశారు.

## పాటిపల్లిలో పాస్ పుస్తకాలు పంపిణీ



**మునగపాక, జనవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో శనివారం వీఆర్వో సముద్రం అధ్యక్షతన డిప్యూటీ తహసిల్దార్ ఆర్ వి మురళీధర్, రీ సర్వే డీటీ భరత్ అతిథులుగా పాల్గొని రైతులకు పంపిణీ చేశారు, జనసేన నాయకులు ఆడారి గోవిందరావు, మొల్లేటి వెంకట భోగేశ్వరరావు, చేతుల మీదగా పంపిణీ చేశారు, గత వైకాపా ప్రభుత్వం వలన రీ సర్వేలో రైతుల భూముల వివరాలు తప్పులు తడకగా పడ్డాయని, అవి సరి చేయడానికి ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆడారి భాస్కరరావు, పల్లా సన్యాసిరావు, పాలిసెట్టి జగదీష్, గొల్లవిల్లి సత్యనారాయణ, బి శెట్టి అప్పలనాయుడు, గొల్లవిల్లి త్రిమూర్తులు, కొయిలాడ లక్ష్మణరావు, కొయిలాడ లచ్చబాబు, కొయిలాడ పరుశురాం, ద్రాక్షారపు రామచంద్రరావు, కొయ్య చక్రం, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చీములపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**అచ్యుతాపురం, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలాపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా శ్రీ పారిపిల్లమ్మ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ సియ్యాద్రి బుజ్జి, ఎమ్పిటిసి నగిరెడ్డి నాగేశ్వర్రావు, మాజీ సర్పంచ్ మామిడి శివ అప్పారావు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. జిల్లా స్థాయిలో 61 . టీమ్లు టోర్నమెంట్లో పాల్గొన్నాయని. రోజుకు నాలుగు మ్యాచ్లు ।జరుగుతున్నాయని టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రాల శివ అన్నారు. టోర్నమెంట్లో ।। గెలుపొందిన వారికి ప్రథమ-రూ. 20వేలు, ద్వితీయ-రూ. 15వేలు, తృతీయ-రూ. 10వేలు నగదుతో పాటు బహుమతి ప్రధానం చేస్తామన్నారు. క్రికెట్ టోర్నీ నిర్వాహకులు పారిపిల్లి శ్రీను, మామిడి వంశీ, గుర్రాల శ్రీను, పెయ్యల మోహన్, పెయ్యల శేఖర్, పెయ్యల్నగిరి, జనపాల నూకరాజు, నెయ్యాద్రి రవి. పారిపిల్లి శేషు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ నవ్య ఆధ్వర్యంలో అంగర్ వీక్




**నర్సీపట్నం, జనవరి 3, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ ఆదేశాలకు అనుగుణంగా లయన్స్ క్లబ్ నవ్య జనవరి 3 తేదీ నుంచి 11వ తేదీ వరకు ""అంగర్ " వీక్ (ఆహారం అవసరం) అనే కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దబొడ్డేపల్లి జడ్పీ హెచ్ హై స్కూల్ మరియు ఎలిమెంటరీ స్కూల్లో ఉన్నటువంటి పిల్లలకు అలాగే పదోతరగతి సాయంత్రం ప్రైవేట్ క్లాస్ కు హాజరవుతున్న పిల్లలకు అవసర మైన అల్పాహారం మొత్తం 750 మందికి ఈ సందర్భంగా అందించడం జరిగింది. అల్పాహారం అందించిన వెలగ నారాయణరావు పద్మనాభుని చిన్న కన్నయ్య శెట్టి, అమలకంట ప్రియాంక ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బేతిరెడ్డి విజయకుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నవ్య పాతిక సంవత్సరాలుగా నర్సీపట్నంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నర్సీపట్నం పుర ప్రజలకు విద్య, వైద్య పరంగా క్లబ్ సభ్యుల సహకారంతో అనేక సేవలందించి 25 సంవత్సరాల జూబ్లీ జరుపుకుంటున్న ఈ సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు అలాగే ఈరోజు భారతదేశ ప్రథమ ఉపాధ్యాయురాలుగా సేవలందించిన సావిత్రిబాయి పూలే జన్మదిన పురస్కరించుకొని జడ్పీ . హెచ్ పెద్దబొడ్డేపల్లి లో ఉన్నటువంటి మహిళ ఉపాధ్యాయ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కర్రి రాంగోపాల్ , క్లబ్ సభ్యులు డాక్టర్ విజయశాంతి , గొలుసు శీను , వెళదామని పద్మనాభుని రాజశ్రీ , సుతపల్లి చైతన్య క్లబ్ ట్రెజరర్ సుధీర్ కుమార్, పూడి అప్పారావు, స్కూల్ హెచ్ఎం రవి ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.